ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 09.03.2025 | సంపుటి : 11 సంచిక : 237 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# సాధారణ మహిళా ప్రయాణికులను యాజమానులను చేస్తాం

## ఓ అన్నగా మాట ఇస్తున్నా.. మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తా..

**వారిని బలోపేతం చేస్తేనే రాష్ట్రంలో 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుంది**

**మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం సోనియాగాంధీ విశేష కృషి చేశారు**

**సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం రేవంత్**

హైదరాబాద్(జనంసాక్షి): ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానం లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతున్నామని ప్రకటించారు. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు."ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం

మిగతా 2లో..



## అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- అదానీ, అంబాలనీలతో మహిళలు పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతున్నాం
- చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో రూ.550 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- వర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ వర్సిటీలతో పోటీపడాలని సూచన

హైదరాబాద్(జనంసాక్షి):మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తమ ప్రభుత్వం కట్టు బడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వ్యాపారరంగంలో అదానీ, అంబానీలతో రాష్ట్ర మహిళలు

మిగతా 2లో..



## తెలంగాణ పెండింగ్ రైల్వే ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

**కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి**

**రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి**

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషా బాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రం లోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట

మిగతా 2లో..



**ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు అన్ని ఉద్యోగ**

## నియామక పరీక్షల ఫలితాలు నిలిపివేయాలి

**సీఎం రేవంత్‌రెడ్డికి మందకృష్ణ మాదిగ లేఖ**

హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు అన్ని రకాల ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం

మిగతా 2లో..



## ఇంటి దొంగలను ఏరివేయాలి

**కాంగ్రెస్‌లో ఉంటూ భాజపా కోసం పనిచేస్తున్న వారిని ఫిల్టర్ చేయాలి : రాహుల్ గాంధీ**

అహ్మదాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ భాజపా కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.మన బాధ్యతలు నెరవేర్చేంత వరకు అధికారం ఇవ్వమని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన

మిగతా 2లో..

**రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల**

## విస్తరణే లక్ష్యం

**ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్(జనంసాక్షి): మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో రూ. 3,225 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న "అమరరాజా గిగా ఫ్యాక్టరీ -1", "ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్", "లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్", "ఎస్సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" ప్లాంట్లకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.."అమరరాజా అడ్వాన్స్ సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్" తెలంగాణలో 262 ఎకరాల విస్తీర్ణంలో పదేళ్లలో రూ. 9,852 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది.

మిగతా 2లో..




**రాష్ట్రం కోసం ఎంపీలంతా**

## ఏకమవుదాం



**రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం కేంద్రంపై ఒత్తిడి తెద్దాం**

**ఈ విషయంలో గత భారాస ప్రభుత్వం పదేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించింది : డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు.పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ధి చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అడ్జెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. హాజరు కాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామని, అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని చెప్పారు

**వ్యవసాయ మార్కెట్ల ద్వారా ఇసుకను విక్రయించండి**

సామాన్యులకు అందుబాటులోకి తీసుకురండి

రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

వార్త 2లో

**సంపద, వనరులు అందని వర్గాలపై విశ్లేషణ చేయండి**

స్వతంత్ర, మేధావుల కమిటీని కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తెలంగాణ ప్రయోజనాల కోసం**

## ఏం చేయాలో మాకు తెలుసు

**కాంగ్రెస్ మాకు చెప్పాల్సిన అవసరం లేదు**

**ఎంపీల సమావేశానికి హాజరుకాలేం..**

**భట్టికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ**

హైదరాబాద్(జనంసాక్షి): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని

మిగతా 2లో..

**టన్నెల్‌లో గల్లంతైన వారి కుటుంబాలను**

## ఆదుకుంటాం

**సొరంగం ప్రమాద సహాయక చర్యలపై మంత్రి ఉత్తమ్ సమీక్ష**

నాగర్‌కర్నూల్(జనంసాక్షి):ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలి వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలపై ఆయన చర్చించారు.సొరంగంలో జరిగిన ప్రమాదాల్లో ఇలాంటి క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదని చెప్పారు. "14 కిలోమీటర్ల సొరంగ మార్గం ఉంది. చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసే వాళ్లకూ ప్రమాదం ఉంది. అందుకే రోబోల సాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నాం. కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకేచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించారు. ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకుంటాం" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది కార్మికుల ఆచూకీ కోసం ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. పనుల్లో మరింత వేగం పెంచేందుకు సింగరేణి నుంచి అదనపు కార్మికులను పిలిపించారు. ఈమేరకు అవసరమైన సామగ్రితో శుక్రవారం 110 మంది కార్మికులు టన్నెల్ లోనికి వెళ్లారు. అదే సమయంలో సొరంగం

మిగతా 2లో..




**అమెరికాపై సుంకాల తగ్గించడానికి**

## భారత్ అంగీకరించింది

**వైట్‌హౌస్ సమావేశంలో అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్ అత్యధికంగా సుంకాలు వసూలుచేస్తోందని.. ఆ దేశంలో ఏవీ విక్రయించడానికి వీలు లేనంత భారంగా అవి ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం..భారత్ చర్యలను తాము బహిరంగ పరచడం వల్ల సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి సుంకాల అంశాన్ని ప్రస్తావించారు.ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా త్వరలో భారత్‌లో అడుగుపెట్టనుంది. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110శాతం సుంకాలు విధిస్తోంది. ఈ విషయంపై ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు భారత్‌పై బహిరం

మిగతా 2లో..



**బందీల విడుదలపై ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు: హమాస్**

వార్త 2లో



## కర్ణాటకలో దారుణం

**హంపిలో విదేశీ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్**

**వారి సన్నిహితులను కాలువలోకి తోసేసిన దుండగులు.. ఒకరి గల్లంతు**

బెంగళూరు,మార్చి8(జనంసాక్షి):భారత్ సందర్శనకు వస్తున్న టూరిస్ట్ లు మన అతిథులు.. వారిని గౌరవించాలనే విచక్షణ మరిచి కొందరు దుండగులు దాడులకు దిగుతున్నారు. డబ్బులు వసూలు చేయడం, గొడవలు పెట్టుకోవడమే కాకుండా చివరికి అత్యాచారం చేసేవరకు తెగిస్తున్నారు. తాజాగా కర్ణాటకలో జరిగిన గ్యాంగ్ రేప్ సంచలనం సృష్టించింది. కర్ణాటకలో ఇజ్రాయెల్ టూరిస్ట్ (27) తో పాటు ఆమె అద్దెకు ఉంటున్న

మిగతా 2లో..

**మహిళ భద్రతకు**

## అధికప్రాధాన్యం

**అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం: ప్రధాని నరేంద్ర మోదీ**



అహ్మదాబాద్(జనంసాక్షి): గత పదేళ్లుగా మహిళ భద్రత కోసం తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ఆ యన.. మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోం దన్నారు. "ఒక అమ్మాయి ఆలస్యం గా ఇంటికి వస్తే.. తల్లిదండ్రులు ఆ మెను ప్రశ్నిస్తారు. కానీ, అబ్బాయిల విషయంలో మాత్రం అలా జరగదు. కానీ, వారిని కూడా ప్రశ్నించాలి. గడిచిన దశాబ్దంలో మహిళల భద్ర త, మహిళలపై జరుగుతోన్న నేరా లను అరికట్టేందుకు అత్యధిక ప్రాధా న్యం ఇచ్చాం. నిబంధనలు, చట్టాలు

మిగతా 2లో..

## కాకతీయ కాలువలో కుటుంబం గల్లంతు


**ప్రాణాలతో భయటపడ్డ భార్య**

**భర్త, కుమారుడు, కుమార్తె మృతి**

వరంగల్(జనంసాక్షి):జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా



మిగతా 2లో..



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09.03.2025

## తెలంగాణ ప్రయోజనాల కోసం
# ఏం చేయాలో మాకు తెలుసు

గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.''కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తానని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైఓవర్ కింది భాగం పూర్తి కాలేదు. హైదరాబాద్-పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద (జాతీయ రహదారి 65) ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఈ ఫ్లైఓవర్ వద్ద సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు.కాగా తెలంగాణ ఎంపీల సమావేశానికి హాజరు కాకూడదని భాజపా నిర్ణయం తీసుకుంది. ఈమేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు.ఎంపీల సమావేశానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భాజపా ఎంపీలకు శుక్రవారం రాత్రి ఆలస్యంగా సమాచారం అందిందని చెప్పారు. ఎంపీలకు వారి నియోజకవర్గంలో ముందస్తు కార్యక్రమాలు ఉన్నాయని వివరించారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల వల్ల భేటీకి హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఉంటే కాస్త ముందుగా చెప్పాలని కోరారు.

## మహిళ భద్రతకు అధికప్రాధాన్యం

కూడా మార్చాం. అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలు సవరించాం'' అని ప్రధాని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

## పెండింగ్ రైల్వే ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు.

## కర్నాటకలో దారుణం

ఇంటి ఓనర్ (29) ను గ్యాంగ్ రేప్ చేశారు దుండగులు. గురువారం రాత్రి కర్ణాటకలోని హంపీలో ఈ దారుణ ఘటన జరిగింది. వీళ్లతో పాటు వచ్చిన ముగ్గురు పురుషులపై కూడా దాడులు చేసి పక్కనే ఉన్న కాలువలో పడేశారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. హంపీకి 4 కిలోమీటర్ల దూరంలో పర్యాటకులు ఎక్కువగా వస్తుండే సనాపూర్ చెరువు దగ్గర ఈ ఘటన జరిగింది. ఇజ్రాయెల్ మహిళా టూరిస్ట్ తో పాటు ఒడిషా, మహా రాష్ట్ర, అమెరికాకు చెందిన ముగ్గురు పురుష పర్యాటకులపై దుండగులు దాడులు చేశారు . బైక్ పై వచ్చిన ముగ్గురు దుండగులు పెట్రోల్ బంక్ కు ఎటు వెళ్లాలని టూరిస్టులను అడిగారు. ఈ దగ్గరల్లో బంక్ లేదని చెప్పడంతో.. పెట్రోల్ కు డబ్బులు ఇవ్వాలని అడిగారు. 20 రూపాయలు ఇవ్వడంతో ఎక్కువ మొత్తంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడ్డొచ్చిన పురుష టూరిస్ట్ లను కొట్టి కాలువలో పడేశారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ టూరిస్ట్ తో పాటు ఇంటి ఓనర్ ను గ్యాంగ్ రేప్ చేశారు. శుక్రవారం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.. టూరిస్టులు చెప్పిన వివరాల ప్రకారం దుండగులు స్థానికులు. కన్నడం, తెలుగు మాట్లాడుతున్నారు..' అని సీనియర్ పోలీసు అధికారి లోకేశ్ కుమార్ తెలిపారు. కాలువలో పడిన టూరిస్టులలో ఇద్దరు కాసేపటికి బయటికి రాగలిగారు. కానీ అందులో ఒకరు మాత్రం రాలేకపోయాడు.

## బందీల విడుదలపై ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు: హమాస్

గాజాస్ట్రిప్(జనంసాక్షి):బందీల విడుదల వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరును హమాస్ తప్పుపట్టింది. ఆయన ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని ఆరోపించింది. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ తమపై ఒత్తిడి తెచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని హమాస్ ప్రతినిధి ముషిర్ అల్ మస్రీ వ్యాఖ్యానించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అమెరికా అధికారులు హమాస్‌తో నేరుగా చర్చలు జరుపుతున్నట్టు శ్వేతసౌధం ధ్రువీకరించిన వేళ ముషిర్ అల్ మస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. "గాజాలో స్థిరత్వం సాధించేందుకే అమెరికాతో హమాస్ చర్చలు జరుపుతోంది. కానీ, గాజాలో కాల్పుల విరమణ అంశం ప్రమాదకరంగానే ఉంది. చర్చలకు సిద్ధంగా ఉన్నా కూడా మాపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సంధిని పొడిగించి గాజాకు అందాల్సిన కీలక సహాయాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ కుట్ర పన్నుతోంది. హమాస్ మాత్రం బందీల సమస్యను పరిష్కరించాలనుకుంటోంది'' అని పేర్కొన్నారు. "ఈ యుద్ధాన్ని ముగించడంతో పాటు బందీలను పూర్తిగా విడుదల చేయాలని భావిస్తున్నాం. పాలస్తీనియన్ ఖైదీలను విస్మరిస్తూ.. ఇజ్రాయెల్ బందీల విడుదలపై ట్రంప్ దృష్టి పెడుతున్నారు. అమెరికాతో చర్చలు జరిగినప్పుడల్లా హమాస్‌పై బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారి డిమాండ్లను పాటించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. అమెరికా పక్షపాతంగా వ్యవహరిస్తోంది. జోబైడెన్ పాలన మాదిరి కాకుండా ట్రంప్ తటస్థంగా ఉండాలని కోరుతున్నా. బెదిరింపుల ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉండదు'' అని ముషిర్ పేర్కొన్నారు. కాగా.. తమ సంస్థ చెరలో ఉన్న మిగిలిన బందీలను విడుదల చేయకుంటే గాజాను మరింత నాశనం చేస్తానని ట్రంప్ హమాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను చెప్పినట్లు చేయకపోతే హమాస్‌కు చెందిన ఒక్క వ్యక్తి కూడా సురక్షితంగా ఉండడంటూ హెచ్చరించారు. ఆయన మాటలను హమాస్ మాత్రం పట్టించుకోలేదు. శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పుడే మిగిలిన బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. అయితే.. అమెరికా అధికారులు హమాస్‌తో నేరుగా చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించిన వేళలో హమాస్ మరోసారి ట్రంప్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

## రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణే లక్ష్యం

ఇప్పటికే రెండు యూనిట్లు నిర్మాణంలో ఉండగా, తాజాగా రూ. 1,900 కోట్లతో మూడో యూనిట్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉంది.''ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్'' లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ (ఎల్‌ఎఫ్ పీ) టెక్నాలజీ ఆధారంగా బ్యాటరీలు, ఇతర కీలక పదార్థాలను ఉత్పత్తి చేయనుంది. దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 800 కోట్ల వ్యయంతో మూడేళ్లలో రెండు దశల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి కానుంది. సుమారు 300 మందికి ఉపాధి లభిస్తుంది.''లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్'' దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో... రూ. 502 కోట్ల వ్యయంతో వ్యర్థాల ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది. ఐదేళ్లలో రెండు దశల్లో విస్తరించనున్న ఈ పరిశ్రమకు ఏడాదికి 12.50 లక్షల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం ఉందన్నారు.





## సాధారణ మహిళా ప్రయాణికులను
# యజమానులను చేస్తాం

1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదు. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా'' అని సీఎం అన్నారు.

## అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులను ఆయన ప్రారంభించారు. మొత్తం రూ.550 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఇవాళ యూనివర్సిటీకి వచ్చిన ముఖ్యమంత్రి ప్రధాన భవంతిలోని దర్బార్‌హాల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ వర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ వర్సిటీలతో పోటీపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం వస్తే నిరూపించుకుంటున్నారని, వారిని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.వారిని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు రాణించాలంటే వారు ముందు వారు చదువు కోవాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లారు.

## అమెరికాపై సుంకాల తగ్గించడానికి భారత్ అంగీకరించింది

గానే విమర్శలు చేశాడు. ప్రపంచంలోనే కార్లపై అత్యధిక సుంకాలు విధించే దేశంగా అభివర్ణించాడు. తన సంస్థను సుంకాలు లేకుండా భారత్‌లో ప్రవేశపెట్టడానికి మస్క్ అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈ క్రమంలోనే అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. అయితే భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో ఆచితూచి స్పందిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.భారత్ ఆయుధాల కోసం రష్యాపై ఆధారపడడాన్ని మానుకోవాలని యూఎస్ వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ అన్నారు. అప్పుడే భారత్, అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా అధునాతన అమెరికన్ రక్షణ వ్యవస్థలను అందించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని అన్నారు. యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి కొత్త కరెన్సీ కోసం బ్రిక్స్ యత్నిస్తే ఇరుదేశాల సంబంధాలు దెబ్బతింటాయని వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు న్యాయంగా ఉండాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే తమతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అమెరికన్ దిగుమతులపై సుంకాలను తగ్గించాలని న్యూదిల్లీని కోరారు.భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్‌ను అధిక సుంకాల దేశంగా అభివర్ణిస్తూ.. తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్ చైనాలపై విధించే సుంకాలు.. అమెరికా దశను మార్చనున్నాయని అన్నా రు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భాతర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని పేర్కొంది.

## టన్నెల్‌లో గల్లంతైన వారి కుటుంబాలను ఆదుకుంటాం

పైభాగంలోని భూగర్భ పరిస్థితులను తెలుసుకునేందుకు జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్‌ఐ) ప్రతినిధులు అటవీ ప్రాంతంలో సర్వే చేశారు. హైదరాబాద్‌కు చెందిన అన్వీ రోబోటిక్స్, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్లు వరసగా రెండోరోజు కూడా సొరంగంలోని పరిస్థితులను అంచనా వేసేందుకు వెళ్లారు. కేరళ నుంచి వచ్చిన రెండు ప్రత్యేక జాగిలాలు టీబీఎం చుట్టుపక్కల, అక్కడి నుంచి మరికొంత దూరంలో కొన్ని ప్రదేశాలను గుర్తించినట్లు సమాచారం. ఇంతకుముందు జాగిలాలు గుర్తించిన ప్రదేశాలనే ఇవి కూడా గుర్తించినట్లు తెలిసింది.సొరంగంలోకి వెళ్లిన రోబోటిక్ నిపుణులు, ఐఐటీ ప్రొఫెసర్లు చరవాణిలో విపత్తు నిర్వహణ శాఖ అధికారి అర్వింద్‌కుమార్‌తో మాట్లాడారు. లోపల ఉన్న పరిస్థితులను వివరించారు. సంక్షిప్త సందేశాలు పంపి టీబీఎం కత్తిరింపునకు అవసరమైన సామగ్రిని లోకో ట్రైన్ ద్వారా సొరంగంలోకి తెప్పించుకున్నారు. రాకపోకలకు అనుకూలంగా ఉండేందుకు కూలిపడిన మట్టి దిబ్బ వరకు పొక్లెయిన్ వెళ్లేలా టీబీఎంను ఒకవైపు కత్తిరిస్తున్నారు. రోజుకు సుమారు ఐదు అడుగుల మేర తొలగించుకుంటూ ముందుకు సాగుతున్నారు. మరో రెండు రోజుల్లో మట్టి కూలిన ప్రదేశం వరకు పొక్లెయిన్ చేరుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తొలగించిన టీబీఎం సామగ్రిని లోకో ట్రైన్‌తో బయటకు పంపిస్తూ రాకపోకలకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. బీఆర్‌వో సీనియర్ అధికారి కర్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ హర్షిత్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.




## వ్యవసాయ మార్కెట్ల ద్వారా ఇసుకను విక్రయించండి

హైదరాబాద్(జనంసాక్షి):సామాన్యులకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని, ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ప్రారంభించినట్టు.. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలోనూ ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం ప్రజాభవన్లో రెవెన్యూ రిసోర్స్ మొబైల్ జేషన్ సబ్ కమిటీ సమావేశం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరగగా సమావేశంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ప్రజా ప్రయోజనాలకు ఉద్దేశించిన ఇసుక, మైన్స్ శాఖలను అత్యంత ప్రాధాన్యత కలిగినవి గా వివరించారు. ఇసుకకు సంబంధించి ఐటీడీఏలతో త్వరగా ఒప్పందం చేసుకోవాలని మంత్రులు సూచించారు.ఆదాయం ఆర్జించే శాఖల్లో లూ పోల్స్ అరికట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు సాధించాలని మంత్రులు సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకునే లక్ష్యాలు వాస్తవానికి దగ్గరగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య కారకమైన పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డు దాటించాలని గతంలోని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆ నిర్ణయాన్ని వేగవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్యాబినెట్ సబ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు ప్రతినెల ప్రగతిని సమీక్షించాలని, ఆ ప్రగతి వివరాలను ప్రతి మూడు నెలలకు క్యాబినెట్ సబ్ కమిటీకి వివరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఈ నేపథ్యంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను విస్తృతంగా అన్వేషించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రుల వద్ద ఉన్న ప్రధాన అంశాలకు సంబంధించిన విషయాలపై శ్రద్ధ పెట్టి ఉన్నతాధికారులు ఫాలోఅప్ చేసుకోవాలని, వాటిని క్యాబినెట్ ముందుకు తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మై న్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ఎంఏ రిజ్వి, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్, రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఇండస్ట్రీస్ కమిషనర్ విష్ణువర్ధన్, హౌసింగ్ ఎండి గౌతం, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## సంపద, వనరులు అందని వర్గాలపై విశ్లేషణ చేయండి

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ (ఆర్థిక, రాజకీయ, విద్య, సామాజిక, న్యాయ) సర్వే ఆధారంగా చేసుకుని వచ్చిన సమాచారాన్ని, అంకెలు, సంఖ్యల ఆధారంగా సర్వే నివేదికను సంపూర్ణంగా అధ్యయనం చేయాలని స్వతంత్ర, మేధావుల కమిటీని డిప్యూటీ సీఎం కోరారు. సర్వే సమాచారం మేరకు ఏ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా తరతరాలుగా వెనుకబడి ఉన్నాయో, రాష్ట్ర వనరులు అందుబాటులో లేకుండా, ఈ వర్గాలు దూరంగా ఉన్నాయో సమాజంలో అన్ని వర్గాల వారీగా విశ్లేషణ చేసి నెల రోజుల వ్యవధిలో నివేదిక అందజేయాలని కమిటీని కోరారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డి చైర్మన్ గా, ప్రొఫెసర్ కంచ ఐలయ్య వైస్ చైర్మన్ గా, ప్రవీణ్ చక్రవర్తి కన్వీనర్ గా, ప్రొఫెసర్ సుఖదేవు తొరట్, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ శాంత సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, ప్రొఫెసర్ భూక్య భంగ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా జీన్ డ్రీజ్ లతో స్వతంత్ర హోదా కలిగిన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

## ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు అన్ని ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలు నిలిపివేయాలి

చేస్తామని చెప్పి మరోవైపు గ్రూప్స్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించడం సరైంది కాదన్నారు. దీంతో ఎస్సీలకు మరోసారి అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## కాకతీయ కాలువలో కుటుంబం గల్లంతు

హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## ఇంటి దొంగలను ఏరివేయాలి

ప్రసంగంలో రాహుల్ ఈ విధంగా మాట్లాడారు. తమ పార్టీ బాధ్యతలు నెరవేర్చే వరకు రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేయరని రాహుల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా భాజపా అందించిన పాలన విఫలమైందని.. గుజ రాత్ ప్రజలు కొత్త విజన్ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆశించిన విధంగా రాష్ట్రం ప్రగతి సాధించడం లేదని, కాంగ్రెస్ కూడా అందుకు సరైన మార్గాన్ని చూపించలేకపోతోందని అభిప్రాయ పడ్డారు

## కరీంనగర్-తిరుపతి మధ్య
# రోజూ రైలు నడపండి

### రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం లేఖ

హైదరాబాద్(జనంసాక్షి):తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్య లను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు .

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
జిల్లా కలెక్టర్, జనగాం గారి రూడీ ప్రకటన
ఫారం -VII
(చట్టం 30/2013)లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్-1 రూల్ 25 ప్రకారం)

యస్.డి.సి. ఫైల్ నెం.ఎ/72-2/2023 తేది:27-01-2025
కలెక్టర్, జనగాం ఫైల్ నెం.జి2/1596/2022 తేది:13-02-2025
గెజిట్ నెం. జెఎన్/యల్ఎ/06/2025 తేది:14-02-2025

జిల్లా కలెక్టర్ జనగాం, జాఫర్గడ్ మండలము సాగరం గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన విస్తీర్ణం ఎ.10.19 గుంటలు గల భూమి ప్రజా ప్రయోజనాలకై అనగా వ్యవసాయ భూములకు సాగు నీరు అందించుటకు గాను దేవాదుల ప్రాజెక్టులో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి.) భాగంగా 1యల్ 3యల్ డిస్ట్రిబ్యూటరి ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ నిర్మాణము కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా కలెక్టర్, జనగాం జిల్లా గారి ద్వారా భూసేకరణ చట్టం 30/2013 ప్రకారం సేకరించుటకు నిర్ణయించినారు.
కావున పైన తెలిపిన 1 యల్ 3యల్ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ నిర్మాణము కొరకు జనగాం జిల్లా జాఫర్గడ్ మండలము సాగరం గ్రామములో భూమిని సేకరించుటకు రూడి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

అనుబంధము
1 ఎల్ ఆఫ్ 3 యల్ డిస్ట్రిబ్యూటరి ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్
గ్రామము: సాగరం మండలం: జాఫర్గడ్ జిల్లా: జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం మెట్ట/ తరి | భూసేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారు / అనుభవదారు | రికార్డు ప్రకారం పట్టాదారు పేరు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 162 | పట్టా | ఖుష్కి | 0.27 | కొంతం సుధాకర్ తండ్రి కొమురయ్య | |
| 2 | 162 | | | 0.035 | బాట | |
| | | | మొత్తం | 0.305 | | |
| 3 | 161 | పట్టా | ఖుష్కి | 1.01 | ఉపాసి లక్ష్మిబాయి భర్త రాజేశ్వర్ రావు | |
| | | | మొత్తం | 1.01 | | |
| 4 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 1.255 | బాశాపాక యాకయ్య తండ్రి లచ్చయ్య<br>తాటికాయల వెంకటయ్య తండ్రి జక్కయ్య<br>తాటికాయల కొమురయ్య తండ్రి యాకయ్య<br>మచ్చ రాములు తండ్రి లక్ష్మినర్సయ్య | |
| 5 | 4 | ప్రభుత్వ | | 0.12 | రోడ్డు | |
| 6 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.0025 | తాటికాయల వెంకటయ్య తండ్రి యాకయ్య | |
| 7 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.13 | తాటికాయల ఎల్లయ్య తండ్రి కొమురయ్య | |
| 8 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.07 | తాటికాయల అశోక్ తండ్రి బుచ్చయ్య<br>తాటికాయల బాబు తండ్రి బుచ్చయ్య | |
| 9 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.11 | తాటికాయల లక్ష్మి భర్త కొమురయ్య | |
| 10 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.09 | తాటికాయల యాకయ్య తండ్రి ఎల్లయ్య | |
| 11 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.08 | తాటికాయల బాబు తండ్రి బుచ్చయ్య | |
| 12 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.155 | మచ్చ రవి తండ్రి సోమయ్య<br>మచ్చ సోమయ్య తండ్రి సాయిలు<br>మచ్చ యాదయ్య తండ్రి సాయిలు<br>మచ్చ మల్లేష్ తండ్రి సాయిలు<br>మచ్చ ప్రభాకర్ తండ్రి సాయిలు<br>మచ్చ సాయిలు తండ్రి మల్లయ్య<br>బాసుక రామచంద్రు తండ్రి ఎల్లయ్య | |
| 13 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.13 | మచ్చ యాదయ్య తండ్రి బాలయ్య<br>మచ్చ చంద్రయ్య పోశయ్య తండ్రి బాలయ్య | మచ్చ యాదయ్య |
| 14 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.065 | మచ్చ నర్సయ్య తండ్రి బాలయ్య | మచ్చ నర్సయ్య తండ్రి బాలయ్య |
| 15 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.04 | తాటికాయల బాబు తండ్రి సాయిలు | |
| 16 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.07 | మచ్చ బాబు తండ్రి ఎల్లయ్య<br>మచ్చ కుమారస్వామి తండ్రి ఎల్లయ్య<br>మచ్చ శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య | మచ్చ కుమార స్వామి తండ్రి ఎల్లయ్య<br>మచ్చ శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య |
| 17 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.33 | తాటికాయల కొమురయ్య తండ్రి కసుకయ్య | |
| 18 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.07 | బాశాపాక ఎల్లయ్య తండ్రి వీరయ్య | బాషాపక ఎల్లయ్య తండ్రి వీరయ్య |
| 19 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.03 | బాశాపాక వెంకటయ్య తండ్రి వీరయ్య | బాషాపక వెంకటయ్య తండ్రి వీరయ్య |
| 20 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.01 | బాశాపాక చంద్రయ్య తండ్రి వీరయ్య | బాషాపక చంద్రయ్య తండ్రి వీరయ్య |
| 21 | 4 | ప్రభుత్వ | ఖుష్కి | 0.23 | తాటికాయల స్వామి తండ్రి మైసయ్య<br>తాటికాయల యాదయ్య తండ్రి మైసయ్య<br>తాటికాయల బాబు తండ్రి మైసయ్య<br>తాటికాయల చంద్రయ్య తండ్రి సాయిల్<br>తాటికాయల చేరాలు తండ్రి సాయిలు<br>తాటికాయల సోమయ్య తండ్రి సాయిలు<br>తాటికాయల చంద్రమోగిలి తండ్రి జక్కయ్య<br>తాటికాయల సర్వేల్లయ్య తండ్రి జక్కయ్య | |
| | | | మొత్తం | 2.3875 | | |
| 22 | 31 | పట్టా | ఖుష్కి | 0.06 | తాటికాయల వెంకటయ్య తండ్రి జక్కయ్య | |
| 23 | 31 | పట్టా | ఖుష్కి | 0.10 | తాటికాయల చంద్రమోగిలి తండ్రి జక్కయ్య | |
| 24 | 31 | పట్టా | ఖుష్కి | 0.23 | యెరువ రాహుల్ తండ్రి ఆనందరెడ్డి | |
| | | | మొత్తం | 0.39 | | |
| 25 | 30 | పట్టా | ఖుష్కి | 0.34 | గాదే ఎలిజబెత్ భర్త చెవిరెడ్డి | |
| 26 | 30 | పట్టా | ఖుష్కి | 0.0125 | గాదే ఇన్న రెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | |
| 27 | 30 | పట్టా | ఖుష్కి | 0.19 | గాదే రాజు రెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | |
| 28 | 30 | పట్టా | ఖుష్కి | 0.01 | గాదే బాల్ రెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | |
| | | | మొత్తం | 1.1525 | | |
| 29 | 33 | పట్టా | ఖుష్కి | 0.145 | గాదే బాల్ రెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | |
| | | | మొత్తం | 0.145 | | |
| | | | మొత్తం | 10.19 | | |

వృక్షములు / నిర్మాణములు
గ్రామము: సాగరం మండలం: జాఫర్గడ్ జిల్లా: జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూసేకరణ చేయు విస్తీర్ణము | పట్టాదారు/ అనుభవదారు | వృక్షములు | నిర్మాణములు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 4 | 0.23 | తాటికాయల స్వామి తండ్రి మైసయ్య<br>తాటికాయల యాదయ్య తండ్రి మైసయ్య<br>తాటికాయల బాబు తండ్రి మైసయ్య<br>తాటికాయల చంద్రయ్య తండ్రి సాయిల్<br>తాటికాయల చేరాలు తండ్రి సాయిలు<br>తాటికాయల సోమయ్య తండ్రి సాయిలు<br>తాటికాయల చంద్రమోగిలి తండ్రి జక్కయ్య<br>తాటికాయల సర్వేల్లయ్య తండ్రి జక్కయ్య | వేప-12<br>సమిలి నార-1 | | |
| 2 | 31 | 0.23 | యెరువ రాహుల్ తండ్రి ఆనంద్‌రెడ్డి | సమిలి నార-1 | పైప్ లైన్ | |
| 3 | 30 | 0.19 | గాదే రాజురెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | | పైప్‌లైన్ | |
| 4 | 30 | 0.19 | గాదే బాల్‌రెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | | పైప్‌లైన్ | |
| 5 | 33 | 0.145 | గాదే బాల్‌రెడ్డి తండ్రి సల్మాన్ రెడ్డి | | పైప్‌లైన్ | |

సెక్షన్ (15) చట్టం 30/2013 క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూడి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా నిర్వాసితులు కావడం లేదు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా భాగములలో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాసం యూనిట్-2 నీటి పారుదల శాఖా జనగాం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయ పని దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, యల్.ఎ.ఆర్&ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం
సం/- అదనపు కలెక్టర్, జనగాం
సం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR Ro.No.759/LA/PP/Advt/Pub/2024-25

# వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి

- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) :** భావజాల రంగంలో మంచుకొస్తున్న ప్రమాదాన్ని ప్రజలకు వివరించేందుకు వాస్తవాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు జి.రాములు అధ్యక్షతన హైదరాబాద్ (ఆర్ టి సి క్రాస్ రోడ్) లో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కట్టబెట్టేందుకు పూనుకుంటున్న దని, కార్పొరేట్ దోపిడీ ప్రజలకు అర్థం కాకుండా ఉండేందుకు భావోద్వేగాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చేందుకు పూనుకుంటున్నదని అన్నారు .వాస్తవాలను, కార్పొరేట్ దోపిడీ ని ప్రజలకర్థమయ్యే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.

సీనియర్ నాయకులు ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజానీకంలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టి లౌకిక శక్తులను విశాల ప్రాతిపదికన సమీకరించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లా మండల స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల జీవనోపాధిని కుంగదీస్తున్న ఆర్థిక సమస్యల మీద పోరాటం చేస్తూనే ప్రజలలో చీలికలు తీసుకొచ్చే విభజన ,విద్వేష విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సిద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. లౌకిక, అభ్యుదయ తాత్విక భావాలను సంస్కరణ ఉద్యమ నేతల జీవితాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్, ఎండి అబ్బాస్, ఎండి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు తిప్పేసిన 'ధనలక్ష్మి జువెల్లరీ'

- సుమారు రూ. 2 కోట్లు కాజేసి బంగారు నగల వ్యాపారి పరార్
- న్యాయం చేయాలని మంథని పోలీసుల వద్దకు బాధితుల క్యూ






**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో మరో జువెలరీ షాప్ బోర్డు తిప్పేసిన ఘటన సంచలనంగా మారింది. ఇటీవల రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖనిలో జువెలరీ షాప్ యజమాని కోట్లల్లో వసూలు చేసి బోర్డు తిప్పేసిన ఘటన మరవకముందే మరొక ఘటన వెలుగులోకి వచ్చింది. మంథని పట్టణంలో ధనలక్ష్మి జువెలర్స్ షాపు యజమానులు కస్టమర్స్ దగ్గర నుండి బంగారంతో పాటు నగదు తీసుకొని రాత్రికి రాత్రి పరారైన సంఘటన మంథనిలో సంచలనం సృష్టించింది. మహారాష్ట్రకు చెందిన బంగారు నగల వ్యాపారి తోరత్ సీతారాం ఆయన ఇద్దరు కుమారులు ప్రవీణ్, ప్రశాంత్ లు గత 30 సంవత్సరాలుగా మంథనిలో బంగారు నగల వ్యాపారం చేస్తున్నారు. మంథనితో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన చాలామంది ధనలక్ష్మి జువెలర్స్ షాప్ లో బంగారు నగలను తయారీకి ఆర్డర్స్ ఇచ్చారు. ధనలక్ష్మి జువెలర్స్ షాపు యజమానులు వారికున్న పరిచయాలతో ప్రజలను నమ్మించి అప్పులు చేసి డబ్బులతో పాటు బంగారం, వెండి తీసుకొని వారం రోజుల క్రితం పరారయ్యారు. తెల్లవారి తెలిసినప్పటికీ స్థానికంగా ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లినట్టు ఒక ప్రచారం జరిగింది. వారం రోజులైనా తిరిగి రాకపోవడం, వారి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో బాధితులంతా మోసపోయమని గమనించి శనివారం మంథని పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టారు. బాధితుల వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించిన మంథని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. సుమారు 52 మంది బాధితుల నుండి 708 గ్రాముల బంగారంతో పాటు ఒక కేజీ వెండి, 52 లక్షల రూపాయలు నగదుకు సంబంధించి ఇప్పటివరకు ఫిర్యాదులు అందినట్లు పోలీసులు తెలిపారు. బాధితులు ఇంకా మరి కొంతమంది ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పసుపు పంటకు రూ.15వేలు గిట్టుబాటు ధరను కల్పించాలి

**తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్**



**హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు పంటకు క్వింటాలుకు రూ.15వేల గిట్టుబాటు ధరను కల్పించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు కన్నీరుమున్నీ రవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పసుపు దిగుబడి తగ్గి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మానసిక ఆవేదనకు గురవుతుండగా దానికి తోడు ప్రస్తుత మార్కెట్లో క్వింటాలుకు సగటు ధర రూ.7వేల నుండి 10,500 రుపాయల వరకు దాటని పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. చెమటోడ్చి పండించిన పసుపు పంటకు మార్కెట్లో ఆశించిన ధర అందని ద్రాక్షగానే మిగిలిపోయిందనీ, పెట్టుబడి కూడా రాని దయనీయ పరిస్థితులతో రైతులు కొట్టుమిట్టాడుతున్నందున ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు రాకపోగా అప్పులే మిగులుతున్నందున పసుపు పంట సాగు నుండి రైతులు తప్పుకునే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దేశానికి వెన్నుముక్క అయినందున అలాంటి రైతు కష్టాలపాలు అయితే దేశం కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తూ కనీస గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులతో చెలగాటమాడుతోందని ధ్వజమె త్తారు. పసుపు రైతులు ఒకవైపు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక సతమతమవుతుంటే కొందరు దళారులు నిట్టనిలువునా రైతులను దోచుకుంటున్నారని తెలిపారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర లేక ప్రతి ఏడాది ఏడాదికి సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గుతోం దన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం మేలుకొని పసుపు పంటకు రూ.15వేల గిట్టుబాటు ధరను కల్పించేలా చర్యలు తీసుకోని పసుపు రైతులను ఆదుకోని న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు మహిళలు






**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ డీసీవో సుధాకర్, నాగేశ్వర్ పిలుపు మేరకు కమిషనర్ సురేందర్ మోహన్ ఆధ్వర్యంలో స్నాక్స్ కో ఆపరేటివ్ సొసైటీ సమక్షంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా క్రిమినల్ జడ్జి జస్టిస్ సుమిత్ర హాజరై మాట్లాడారు. ఆర్థిక క్రమశిక్షణకు మహిళలు పెట్టింది పేరు అని, అన్నింట్లోనూ వాళ్ల ప్రాతినిథ్యం అమోఘమని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నాక్స్ ప్రెసిడెంట్ గీత, సెక్రటరీ అలివేలు మంగ, వైస్ ప్రెసిడెంట్ నవనీత, డైరెక్టర్ నిర్మల, ఆఫీస్ రెప్రజంటేటివ్ లావణ్య పాల్గొని విజయవంతం చేశారు. ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# గ్రీన్ చానల్ ద్వారా గుండె తరలింపు

- ఎల్‌బీ నగర్‌లోని కామినేని హాస్పిటల్ నుంచి జూబ్లీహిల్స్ అపోలోకు..
- అత్యవసర గుండె మార్పిడి కోసం..





**హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోగికి అత్యవసరంగా గుండె మార్పిడి చేయాల్సిన పరిస్థితుల్లో అపోలో హాస్పిటల్, జీవన్‌ధాన్ తెలంగాణ కలిసి నాగోల్ నుంచి జూబ్లీహిల్స్ వరకు మెట్రో రైలు గ్రీన్ చానల్ ద్వారా గుండెను అత్యవసరంగా తరలించాయి. ఈ తరలింపు ప్రక్రియ ఎల్‌బీ నగర్ కామినేని హాస్పిటల్ దగ్గర రాత్రి 8:04 నిమిషాలకు అంబులెన్స్ ద్వారా ప్రారంభమైంది. అక్కడ నుంచి నాగోల్ మెట్రో స్టేషన్కు 8:12 నిమిషాలకు తీసుకువచ్చారు. అక్కడ నుంచి జూబ్లీహిల్స్ మెట్రో స్టేషను చేరుకోవడానికి 8:35 అయింది. మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌కు ఐదు నిమిషాలు పట్టింది. అంటే 8:40 నిమిషాలకు హాస్పిటల్‌కు తరలించారు. ఇంట్లో అకస్మాత్తుగా తల తిరగడంతో 49 సంవత్సరాల వ్యక్తి కింద పడిపోయారు. దీంతో ఐసీ బ్లీడ్ (ఇంట్రాసెరెబ్రల్ రక్తస్రావం) జరిగింది. ఇదే సమయంలో డైలేటెడ్ కార్డియోమయోపతి (గుండె పొంగిపోవడం), తీవ్రమైన ఎల్‌వీ డిస్ఫంక్షన్ (ఎడమ గుండె గదిలో పని తీరు తగ్గడం) వల్ల గుండె వైఫల్యం వల్ల ఒక 44 సంవత్సరాల వ్యక్తి బాధపడుతున్నారు. ఈయన రైతు, ముగ్గురు పిల్లలు. ఫిబ్రవరి 19, 2025 నుంచి పరిస్థితి మరింత దిగజారింది. రెండు సార్లు హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందారు. శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారు. పరిస్థితి విషమించడంతో మళ్లీ హాస్పిటల్‌కు వచ్చారు. ఈ స్థితిలో వెంటనే గుండె మార్పిడి చేయకపోతే ప్రాణాల్ని కాపాడుకోవడం అసాధ్యం. ఇటువంటి పరిస్థితులలో గ్రీన్ కారిడార్ ద్వారా గుండె మార్పిడికి వేగంగా చర్యలు తీసుకున్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులో వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి

- దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, మార్చి8 (జనంసాక్షి) :** వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను శనివారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు. వరంగల్‌కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భగా అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని.. దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. హైదరాబాద్ తర్వాత పెద్ద మహానగరం వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వచ్చిందని తెలిపారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్‌ను ఎవరో వచ్చి తామిచ్చామని చెప్పుకుంటే పర్వాలేదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్‌కు ఇండస్ట్రీస్ రాలేదు రా వాల్సినటువంటి ఎయిర్‌పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా ఇంకా రాలేదని చెప్పారు. తమ అందరి కృషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని అన్నారు. చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో తామంతా పనిచేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌తో సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. బీజేపీలో గెలిచిన కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రం గురించి ఏం పట్టనట్టుగా ఉండటం బాధాకరమని చెప్పారు. ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి పనులకు బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ కళా సాకారం అవుతున్న వేల దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లిలో ఉన్న కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరామని చెప్పారు. వెంటనే స్పందించిన అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజతలు తెలిపారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ ను సారపాక (భద్రాచలం)వరకు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు,పెనుబల్లి నుంచి కొండపల్లి వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని లేఖలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- తెలంగాణ భవన్ లో మహిళా దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదించినప్పటికీ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని, దాంతో దేశవ్యాప్తంగా మహిళలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో జరిగిన వేడుకలకు ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సంవర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ 2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలను స్వాగతిస్తున్నామని, మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఇండ్లల్లో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలని చెప్పారు.

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేదంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

**హైదరాబాద్, మార్చి8 (జనంసాక్షి) :** కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతు న్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు.

# పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం

- బలవన్మరణానికి పాల్పడిన వరుడు
- శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబం

**జగిత్యాల, మార్చి8(జనంసాక్షి) :** పెళ్లితో కళకళలాడాల్సి ఇల్లు కాస్త బంధువుల రోదనలతో నిండిపోయింది. పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పచ్చని పందిరిలో అంగరంగ వైభవంగా జరగాల్సి పెళ్లి.. వరుడి ఆత్మహత్యతో బంధువుల రోదనలతో మునిగిపోయింది. అప్పటి వరకు ఆనందంగా గడిపిన ఆ కుటుంబం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. జగిత్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. వెల్లుల్ల గ్రామానికి చెందిన కిరణ్‌కు వారం క్రితమే నిశ్చితార్థం జరిగింది. ఆదివారం ఉదయం పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లికి అన్ని కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. రెండు మూడు రోజుల క్రితమే కిరణ్ ఫోటో షూట్‌కు కూడా వెళ్లాడు. అంతాబాగానే ఉందనుకున్న సమయంలో మరో 24 గంటల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు కిరణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి తరపు, అబ్బాయి తరపు అంతా బాగానే ఉందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే కిరణ్‌ను ఎవరైనా ఎగతాలి చేశారా లేక ఇంకేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వరుడి బలవన్మరణంతో రెండు కుటుంబాల్లో కూడా విషాదఛాయలు అలముకున్నాయి. మరికొద్దిగంటల్లో పెళ్లిపీటలపై కూర్చోవాల్సిన వరుడు కిరణ్ ఇలా సూసైడ్ చేసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
9 మార్చి 2025
తెలంగాణ

# రాష్ట్రం కోసం ఎంపీలు కలిసి పని చేయలేరా?



రాష్ట్రం కోసం పార్లమెంటు సభ్యులు కలిసి పనిచేయడంలో తప్పేముంటుంది. వారందరూ కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తే ప్రజల్లోనూ మంచి పేరు ఉంటుంది రాష్ట్రంలో కేంద్రంలో ప్రభుత్వాలు వేరువేరు పార్టీ లకు సంబంధించినవి కావచ్చు డబల్ ఇంజన్ సర్కార్ కాకపోవచ్చు అయినంత మాత్రాన డబల్ ఇంజన్లా పనిచేస్తే తప్పేముంది? తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్రంలోని ఎంపీలు అందరినీ పార్టీలకతీతంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆహ్వానించడం జరిగింది. దానికి ఒక కాంగ్రెస్ ఎంపీలు తప్ప మిగతా వాళ్ళు ఎవరు హాజరైనట్టుగా లేదు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మరోసారి ఎంపీల సమావేశం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

**7 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రం.**

రాష్ట్ర ప్రయోజనాలు ఈరోజు ఎంతో అవసరం ఇప్పటికే 7 లక్షల కోట్లపై చిలుకు అప్పుల్లో కూరుకుపోయి ఉంది రాష్ట్ర ప్రజలకు అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన పలు గ్యారంటీల అమలుకు నిధులు లేవు కేంద్రం నుంచి రావాల్సిన పనుల వాటా మొత్తంలో చాలా తక్కువ కేంద్రం రాష్ట్రాలకు ఇస్తున్నదని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు పేర్కొనడం జరిగింది. వివిధ శాఖల కేంద్ర మంత్రులను రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రుల ప్రతినిధి బృందం వెళ్లి కలిసి నిధుల కోసం పో విజ్ఞప్తి చేయడం జరిగింది. నిధులు లేకుంటే రాష్ట్రం అభివృద్ధి కావడం కష్టంగా ఉంటుంది కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను న్యాయంగా ఇచ్చినప్పుడే ఆ రాష్ట్ర అభివృద్ధికి అవకాశం ఉంటుంది. ఇటీవల బీజేపీ ఇతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు చాలా తక్కువ ఇవ్వడం జరిగింది. నిధుల కేటాయింపులో వివక్షత చాలా స్పష్టంగా కనబడింది.

**వాటాలో వివక్షత.**

ఈ విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ కలిసి తెలియజేయడం కూడా జరిగింది ఒక తెలంగాణ మాత్రమే కాదు అటు కర్ణాటక, కేరళ, తమిళనాడు, రాష్ట్రాలలోనూ విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నిధుల కేటాయింపులో చాలా అన్యాయం జరుగుతున్నది. తెలంగాణలో బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. కిషన్ రెడ్డి బొగ్గు శాఖ మంత్రిగా అటు బండి సంజయ్ హోం శాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్నారు మంచి ప్రాతినిధ్యమే తెలంగాణకు ఉన్నది. అయితే తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు ఏమాత్రం కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పట్టించుకోవడంలేదని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తున్నది. ఇదంతా ఒక ఎత్తు కాగా తాజాగా కిషన్ రెడ్డి మాత్రం తమకు రాష్ట్ర అభివృద్ధి గురించి చెప్పాల్సిన అవసరం లేదని, అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో రాష్ట్రంలో చెప్పించుకోవాల్సిన అవసరం లేదని హారరండిగా పేర్కొంటారు నిజానికి అది ఏమైనాప్పటికీ రోడ్ల కోసం ఇతర అభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఇస్తున్నప్పటికీ ఆ విషయం ఏదో కలిసి చర్చిస్తే తప్పేముంది డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమావేశం ఏర్పాటు చేస్తే ఆ సమావేశానికి వెళ్లడానికి నామోషీ ఎందుకు? పార్టీ ల ఎజెండా వేరు కావచ్చు. నిజానికి అంతుచిక్కని విషయం ప్రజల్లో కూడా ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వము పార్టీలకు అతీతంగా కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయడం వల్ల ఎలాంటి నష్టం జరగదు. అయితే ఎంపీలందరూ పార్టీలకు అతీతంగా కలిసి పని చేస్తే ఏదో మునిగిపోయేటట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడడంలో అసలు అర్థం లేదు. ఎంతో అనుభవిశాలి, అయిన కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలకతీతంగా ఉన్న ఎంపీలు అందరినీ ఒకటి చేసి కేంద్రం నుంచి రావలసిన నిధులు ఇతర రాష్ట్ర ప్రయోజనాలను తీసుకుని రావచ్చు అందుకోసం డబుల్ ఇంజన్ సర్కారే ఉండాల్సిన అవసరం లేదు మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ బీహార్లలో ఎన్డీఏ కూటమి సర్కారు ఉంది. అక్కడ కలిసి పని చేస్తున్నారు. ఇక్కడ కలిసి పనిచేయడంలో కష్టమే ఉంటుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని దూరంగా ఉంటే ఎట్లా తెలంగాణ ప్రయోజనాలు ఇప్పుడు ఇక్కడ చాలా ప్రధానం ముఖ్యంగా తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి బొగ్గు సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది కొత్తగా బొగ్గు బ్లాకులను తీసుకుని రావాలి.

**కిషన్ రెడ్డి పెద్దన్న పాత్ర పోషించాలి.**

బొగ్గు శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల్లోనే ఉంది. ఎంపీల అందరిని పార్టీలోకి అతీతంగా సమన్వయపరిచి ఏదో ఒక పద్ధతిలో సింగరేణికి బొగ్గు బావులు కేటాయించే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి పరిష్కారం చేయవచ్చు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ఉన్న అనుభవాల దృశ్య పెద్దన్న పాత్రను ఆయన పోషించవచ్చు. కేవలం మీటింగులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆర్గనైజ్ చేశారని నెపంతో సమావేశానికి ఎవరు హాజరు కాకపోవడం అనేది సబబుగా కనిపించడం లేదు. గతంలో తెలంగాణ సాధించే విషయంలోనైనా ఇతర రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయంలోనైనా కేంద్రంలో అధికారంలో ఎవరైనా ఉండనీయండి, రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ఎంపీలు కలిసి పనిచేసిన కదిలిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైంది. రాష్ట్రానికి మేలు జరుగుతుందనుకుంటే ఎంపీలు కలిసి పని చేయడంలో తప్పులేదు. ఎలక్షన్లు ఓట్లు అధికారం ఇవన్నీ కాసేపు పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాల వైపుకు దృష్టి మరలిస్తే మంచిది, అనే అభిప్రాయం రాష్ట్ర ప్రజల్లోనూ ఉన్నది ఎన్నికలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి.


**ఎంపీ లారా కలిసి కదలండి.**

అధికారం ఎవరికి ఇవ్వాలో ఓటర్లు వారికి ఇస్తారు. ఒకటి రెండు సీట్లు అటూ ఇటూ కావచ్చు అంతమాత్రాన ఒకరు బలవంతులు కాదు! మరొకరు బలహీనులు కాదు. అందరినీ కలుపుకొని నడవడమే ప్రస్తుత లక్ష్యంగా పెట్టుకోవాలి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సబ్కా వికాస్ సబ్కా సాథ్ అంటూ నిలదీస్తూ ఉంటారు అటువంటిప్పుడు సబ్ ఎంపీ కే సాత్ కదిలితే తప్పేముంది? చలో అందరూ ఎంపీలు కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేద్దామని ప్రమాణం చేయండి. పార్టీలకు అతీతంగా కలిసి పనిచేసే నూతన విధానాని కి శ్రీకారం చుట్టండి! దేశానికి రాష్ట్రానికి ఆదర్శం కండి. ఆవాజ్ దో హమ్ ఏక్ హై.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# ఉద్యోగుల ఆవేదన!?



ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉద్యోగులు వారి విధులను నిర్వహిస్తూ ఉంటారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ రకాల బిల్లులు ఈ కుబేరులో పెండింగ్లో ఉండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీంతో వారి బాధ వర్ణనాతీతం. గత మూడేళ్ల నుంచి వివిధ రకాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారి బిల్లులను చెల్లించడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు ఇతర బిల్లులను చెల్లించడం లేదు. చివరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన బిల్లులను చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నది. గత పాలకుల హయాంలో నుంచి ఉద్యోగుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా వాటి ఊసే ఎత్తకుండా ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ కాలాన్ని వెల్లదీసినా ఉద్యోగ, ఉపాధ్యా య, పెన్షనర్లు భరించారు. పాలకులు మారితే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగులంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండో పీఆర్సీ కమిటీ ఏర్పడింది. 2023 జూలై ఒకటో తేదీ నుంచి కొత్త పిఆర్సీ అమలు కావలసి ఉన్నది. 19 నెలలు గడిచిపోయినా పిఆర్సి నివేదికను ఇప్పటివరకు ప్రభుత్వానికి సమర్పించలేదు. 2025-26 బడ్జెట్లో డిఏలు, పీఆర్సీ అమలు గురించి ఏమైనా ప్రస్తావనో, బడ్జెట్ కేటాయింపులో ఉంటాయేమో అని ఉద్యోగులు "చకోర పక్షుల్లా" ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 3.69 లక్షల మంది ఉద్యోగులు, 2.87 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన మాత్రం ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ చెల్లిస్తుంది. ఇదే ఉద్యోగులకు ఇచ్చే అతి పెద్ద ప్రయోజనంగా చెప్పుకుంటున్నారు. పస్తులుండి ఉద్యోగులు విధులు నిర్వహించాలా. మాకు కుటుంబము, సమస్యలు, అనారోగ్యము ఇవేవీ ఉండవా? వీటిని పరిష్కరించరా? ఒక్కసారి మానవీయ కోణంలో ఆలోచించండి. గత మూడేళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఏ ఒక్క సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. ఇది వాస్తవం కాదా. ధర్నాలు చేస్తే కేసులు పెడుతున్నారు. సమస్యలు పరిష్కరించక పోతిరి, పట్టించుకోండని వినతి పత్రాలు ఇస్తే పట్టించుకోకపోతిరి. మా సమస్యలు గత, ప్రస్తుత ప్రభుత్వాల కాలయాపనలతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఉద్యోగులకు నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయి. ఈ ఏడాది జనవరితో కలిపితే ఐదు డిఏలు అవుతాయి. డిఏల మంజూరీలో కూడా తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మానిఫెస్టోలో పిఆర్సీ ప్రకటిస్తామని, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డు సమస్యలు లాంటి హామీలను అధికారం చేపట్టగానే పరిష్కరిస్తామని చెప్పింది. దానిపై ఇప్పటివరకు అంటే? అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయి. ఇలా గత, ప్రస్తుత ప్రభుత్వాలకు ఉద్యోగులు తమ సేవలతో పేరు ప్రతిష్టలు తెప్పిస్తున్నప్పటికీ, సమస్యలను మాత్రం పెడచెవిన పెడుతున్నారనే ఆవేదనలో ఉన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు చేస్తారు? ఇంకెన్నేళ్ళు ఓపిక పట్టాలి. 2025-26 రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ బడ్జెట్ రాబోతుంది, దీంట్లోనైనా ఉద్యోగుల యొక్క సమస్యలు పరిష్కరించి వారి మనోవేదనను తీర్చాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందనేది విస్మరించరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే మాటలు సమస్యలను పరిష్కరించలేవు కదా!. అనేక సమస్యలతో సతమతమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. గతం నుండి సమస్యల పరిష్కారం కోసం ఆర్థికశాఖ అధికారులను కలిస్తే ప్రభుత్వాన్ని కలవమంటారు. ప్రభుత్వమంటే ఎవరు? అధికారులు ప్రభుత్వంలో భాగం కాదా !.మా సమస్యలు పరిష్కారం కాకపోతే ఏం చేయాలి? ఎవరిని అడగాలి. చావే దిక్కా అంటూ సగటు ఉద్యోగి తన ఆవేదనను వెళ్ళబోసుకుంటున్నాడు.

**ప్రధాన సమస్యలు..**

- ఈ కుబేర్లో రూ.10వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్.
- 19 నెలలు గడిచినా పిఆర్సీ నివేదిక జాడే లేదు.
- జనవరితో కలిపితే 5 డీఏలు కూడా పెండింగ్లోనే ఉన్నాయి.
- సీపీఎస్ రద్దు పై స్పష్టత లేదు.
- స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు న్యాయం జరిగనేలేదు.
- ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై దృష్టి సారించాలి.
- ఇన్ని సమస్యల పరిష్కారానికి, ఇంకెన్నాళ్లనే ఆవేదన.

అయినా ఇంకా అమానవీయంగా పరిష్కారంపై దృష్టి సారించని ప్రభుత్వ ఉదాసీనతపై ఆవేదనతో కూడిన ఆగ్రహానికి లోనవుతున్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఏ ఒక్కటి కూడా పట్టించుకోని, పరిష్కరించని ప్రభుత్వాల విధానాలను నిలదీయని తీరుతో ఉద్యోగ సంఘాల నాయకత్వాల పై గుర్రుతో ఉన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో దాటవేసే ధోరణిని ఎండగడుతూ ఉద్యోగుల పక్షాన నిలబడి ఉద్యమాన్ని చేస్తారా!. న్యాయమైన సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలకు వంత పాడుతారా ఒక్కసారి ఆలోచించుకోండి. ఈ బడ్జెట్లో ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగుల ఆగ్రహానికి మొదటగా బలికావాల్సింది ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకత్వాలే సుమా!. మీ పదవుల కోసమో ప్రభావం కోసమో సగటు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకండి. పరిష్కారానికి వెంటనే దారులు వెతకండి. ఈ బడ్జెట్లో పరిష్కారాన్ని ప్రభుత్వం చేపట్టేలా ఒత్తిడి తీసుకురండి.

మేకిరి దామోదర్,
సోషల్ అనలిస్ట్,
జిల్లా:వరంగల్, ఫోన్:957366660

# ఏపీ బడ్జెట్ లక్ష్యం కాకులను కొట్టి గద్దలను మేపటానికే..




ఏపీ 2025-26 నూతన బడ్జెట్ రూ 3.22 లక్షల కోట్లతో భారీ అంచనాలతో ప్రవేశపెట్టింది. ఈ సంఖ్యను చూసి అభివృద్ధి, సంక్షేమానికి అనుకూలమైన బడ్జెట్ అని భ్రమించే అవకాశం ఉంది.వివరాలు పరిశీలిస్తే ఈ బడ్జెట్ ప్రజలు ఆకాంక్షలను పాత్ర పెట్టే విధానమే కనపడుతుంది.రాష్ట్ర ఆదాయ వనరులు, పన్నుల పెంపు విధానం, అప్పుల మీదే ఆధారపడే వ్యూహాలు, ఎన్నికల హామీలను తుంగలో తొక్కిలా ఉన్నాయి. ఇది పేదలపై పన్నుల భారాన్ని మరింత పెంచుతుంది. ప్రైవేట్ రంగానికే వత్తాసు పలుకుతుంది.వారికీ లాభం కలిగించేదే. గత బడ్జెట్ కంటే ఎక్కువగా రూ 48,000 కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఆశిస్తుంది. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, రాష్ట్ర జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్, వాహన పన్నుల వల్ల రూ 15,000 కోట్లకు పైగా వచ్చే ఆదాయం సమకూర్చే అవకాశం ఉందని అంచనా వేసింది. పన్నేతర ఆదాయం రూ 7,218 కోట్ల నుంచి రూ 19,119 కోట్లకు పెరుగుతుంది. కేంద్రం పెన్నులు వాటా నుంచి రూ 89,850 కోట్లు గ్రాంట్ల రూపంలో వస్తాయని భావిస్తుంది. బడ్జెట్ లోటు పూడ్చేందుకు రూ 1.04 లక్షల కోట్లు అప్పుగా సేకరిస్తామని అంచనా వేసింది. ఈ బడ్జెట్ లో ప్రధాన ఆదాయం మద్యం అమ్మకాల నుంచే వస్తోంది .ఇది మొత్తం రూ 27,000 కోట్ల ఉండొచ్చు.

అలాగే భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు, సేల్స్ ట్యాక్స్, వాహన పన్నులు పెంచే అవకాశముంది.పన్నేతర ఆదాయం రూ 12,000 కోట్ల పెరిగే అవకాశం ఉంది. మైనింగ్నుంచి ఎక్కువ ఆదాయం ఆశిస్తుంది. కేంద్రం గ్రాంట్లు వస్తాయని ప్రకటించినా గత అనుభవం చేదుగా ఉంది . 2024-25లో కేంద్రం ఇచ్చిన గ్రాంట్లు కేవలం రూ 21,966 కోట్లు మాత్రమే. కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి వచ్చే వాటా పెరుగుతుందని అందించటం శుద్ధ వేస్ట్. ప్రత్యేక హోదా పై డిమాండ్ వదిలేసి ప్రజల పై అధిక పన్ను భారం మోపడం అన్యాయం.ఈ బడ్జెట్ లో రూ 1.04 లక్షల కోట్ల రుణం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ అప్పు పై వడ్డీ, ప్రిన్సిపల్ చెల్లింపులకు ఏటా దాదాపు రూ 60,000 కోట్లు వెచ్చించాలి.రాష్ట్ర రుణ భారం జీడీపీలో 35 శాతం దాటి, తీరని లోటు 4.38 శాతానికి చేరింది. అంతర్గతంగా రూ 81,956 కోట్లు అప్పు తీసుకోగా, కేంద్రం ద్వారా రూ 21,700 కోట్లు రానున్నాయని అంచనా.ఇది ఏకంగా ప్రైవేటీకరణకే దారి తీస్తోంది. ముఖ్యమైన భౌతిక వనరులు, ప్రభుత్వ స్థలాలు ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) మోడల్ను వేగంగా అమలు జరగనుంది. ముఖ్యంగా, కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానం ద్వారా విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు, నాణ్యతగల విద్యుత్, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలను ప్రైవేట్ రంగానికి అప్పగించే పరిస్థితి ఉంది.

క్యాపిటల్ ఎక్స్పెండిచర్ కింద రూ 40,636 కోట్లు కేటాయించినట్లు చూపారు. కానీ గతంలో ఈ నిధులను తగ్గించటం జరిగింది. 2024-25లో రూ 32,713 కోట్లను కేటాయించినా, లాస్ట్ కు రూ 24,072 కోట్లకు కుదించారు. ఈసారి కూడా అదే జరుగుతుంది.సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పనకు నిధులు చూపలేదు. "ఆడబిడ్డ నిధి," ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగ భృతి వంటి హామీలు పూర్తిగా మరిచారు. "తల్లి కి వందనం," "అన్నదాత సుఖీభవ," "దీపం" వంటి పథకాలకూడా తగిన నిధుల్లేవు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల స్థిరీకరణకు రూ 300 కోట్లే కేటాయించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చూపలేదు. డి.ఎస్.సీ. ద్వారా టీచర్ల నియామకాలకు నిధుల్లేవు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గత నాలుగేళ్లలో జాబ్ కార్డుల సంఖ్య 94 లక్షల నుంచి 68 లక్షలకు పడిపోయింది. ఉపాధి రోజులు 43 రోజులకు తగ్గిపోయాయి. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను గత ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా ఆపేసింది. రాష్ట్ర పన్నుల ఆదాయంలో కనీసం 30 శాతం (రూ 32,000 కోట్లు) స్థానిక సంస్థలకు ఇవ్వాల్సి ఉంటే, ఆ నిధులు మళ్లించి ఇతర ఖర్చులకు వాడుతున్నారు. రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పక్కన పెట్టారు. పెండింగ్ బకాయిలు, వేతన సవరణలు, పీఆర్సీ అమలుపై ఏలాంటి స్పష్టత లేదు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతన భద్రత పై ప్రస్తావన లేదు.ఈ బడ్జెట్ ప్రభావం ఘోరంగా ఉండబోతోంది. అధిక పన్నులు వేస్తూ, ఉపాధి చూపకుండా, సంక్షేమంపై కోత విధిస్తే ప్రజలపై భారం పెరుగుతోంది.ఇక ప్రభుత్వ సేవలు ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తారు. మొత్తానికి ఈ బడ్జెట్ ప్రజా కంటకమైందే కానీ, ప్రజా రంజకం కాదు.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.


## ఆఖరి ఆనవాళ్లు..



ఆమె ఆలోచనలన్నీ తెల్లారిందని నిద్ర
లేపుతుంటే....
పెట్టుకున్న అలారం మాత్రం మొద్దునిద్ర
పోతుంది...
ఆమె"కష్టాల్ని" మించిన అలారం
ఎక్కడుందసలు.....
కప్పుకున్న దుప్పటి నేను వెలుగులో పండలేనని
పక్కకి జరిగితే...
గోడకున్న గడియారం బల్లి లెక్క అతుక్కొని నన్నే
చూస్తుంది...
కిటికీలోంచి తొంగి సూసుకుంట సూరీడు
బయటకి రమ్మని సైగ చేస్తుంటే.....
ముడుచుకున్న కాళ్ళు మాత్రం
లేవనంటున్నవ్....
"ఆకిలి" తలుపు కొట్టలేక ఆమె కోసం ఎదురు
చూస్తుంది....
వంటింట్ల అంట్లగిన్నెలు సప్పుడు చేయలేక
మూగబోయున్నవ్ ....
మూలకున్న చీపిరి నడిచి రాలేక
బంధించినట్లు కూసున్నది...
బట్టలన్నీ నా చేతుల్లో తానం చేయాలని
అరాటపడుతుంటే..
మూడురాళ్ళ పొయ్యేమో కళ్ళెర్రజేసి మరీ రమ్మని
బెదిరిస్తుంది...
ఆమె లేస్తే ఒక యుద్ధమే మొదలవుతది.....
ఆదది కట్టుకున్న చీర వెనుక అలిసిపోయిన
దేహమున్నది...
దిద్దుకున్న కాటుకలో కనిపించని కన్నీళు
న్నవ్.....
పెట్టుకున్న తిలకంలో దాచిపెట్టిన
అవమానాలు.....
రెండు నిమిషాల్లో కట్టిన మూడుముళ్ల తాళి...
భారంగా నడిచిన ఏడడుగుల సాక్షిగా.....
పెదవి మీద అబద్ధపు నవ్వును పూయిస్తూ....
అలసిపోయిన గుండెకు జోలపాడుతూ.....
ఆమె మోస్తున్న "దుఃఖమే" ఈ నేల మీద
కనిపించే ఆఖరి ఆనవాళ్లేమో....

తుమ్మల కల్పన రెడ్డి
9640462142

# మహిళ శక్తిని ప్రపంచానికి చాటిన అనోరా అతివల కథా చిత్రం



ఈ అవనిపై అనిర్వచనీయమైన త్యాగానికి, ప్రతిభకి, సేవకి, నిలువెత్తు నిదర్శనం ఆడవారు. కుటుంబంలోనైనా, సమాజంలోనైనా, వివిధ సామాజిక వ్యవస్థలలో రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగం, సాంకేతిక రంగాలలో ఆడవారు ముందంజలో ఉన్నప్పటికీ.వారిపై ఎంతో కొంత ప్రపంచ వ్యాప్తంగా వివక్షత కనిపిస్తూనే ఉంది. ఒకవైపు కుటుంబం కోసం మరొకవైపు సమాజం కోసం పోరాటం చేస్తూ, త్యాగం చేస్తూ, నిత్యం వేదనలకు గురి అవుతూనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన పారిశ్రామిక విప్లవం ఫ్రెంచ్ విప్లవం, రష్యా విప్లవం, అమెరికా విప్లవం, ప్రతి దేశ స్వతంత్రం విప్లవ ఉద్యమాలలో మహిళలు తమదైన శైలిలో పోరాటం చేసినప్పటికీ. 21వ శతాబ్దంలో కూడా అనుకున్న స్థాయిలో మహిళలకు న్యాయం జరగడం లేదు. ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ సమాజంలో అనేక రకాలు మార్పులు చూస్తున్నప్పటికీ స్త్రీ జీవితంలో మాత్రం ఊహించిన స్థాయిలో న్యాయబద్ధ మైన మార్పులు రావడం లేదు. ఇందుకు కారణాలు అన్వేషించి వారికి కావలసిన న్యాయం చేయవ లసిన బాధ్యత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితికి కూడా ఈ బాధ్యత ఉంది. ప్రపంచవ్యాప్తంగా మహిళల సాధికారత, సామర్థ్యాన్ని జరుపుకునే "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా, ఈ సంవత్సరం ఒక చారిత్రాత్మక సంఘటన నమోదైంది. ప్రపంచానికి చెందిన "అతివల కథ" చిత్రం అనోర అత్యున్నత "ఆస్కార్ పురస్కారాన్ని గెలుచు కుంది. ఈ విజయం కేవలం సినిమాకే కాకుండా, మహిళల సృజనాత్మక శక్తి, సాహసానికి ప్రతీకగా నిలిచింది.మహిళా కథానాయిక అనోర జీవిత సంఘర్షణలు, విజయాలను సునిశితంగా చిత్రిస్తుంది. ఒక సామాన్య గ్రామీణ యువతి నుంచి ప్రపంచ వేదికపై నిలిచే వరకు ఆమె ఎదుర్కొన్న సవాళ్లు, సామాజిక పరిమితులతో పోరాటం ఈ చిత్రానికి మూలాధారం.ఇది ఒక యాదృచ్ఛికం కాదుబీ మహిళలు తమ ప్రతిభను ప్రపంచానికి చాటుకునే సందర్భంలో ఈ గుర్తింపు లభించడం ప్రతీకాత్మకం. ఈ పురస్కారం ద్వారా, మహిళల సామర్థ్యాన్ని గుర్తించడం, వారి కథలను ప్రపంచ వేదికపై ప్రదర్శించడం యొక్క అవసరాన్ని హాలీవుడ్ కూడా ఒప్పుకుంది. సాహసానికి ప్రేరణకి మహిళల కథలు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చు కోగలవు అనటానికి నిదర్శనం. సినిమాలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, సమాజంలోని సవాళ్లను ప్రశ్నించే శక్తివంతమైన సాధనం.అనోరా ఆస్కార్ విజయం ఒక "చారిత్రక మైలురాయి". ఇది మహిళలు ఎంతటి అడ్డంకులను ఎదుర్కొన్నా, వారి ప్రతిభకు ప్రపంచం నిలదొక్కుకో వచ్చని నిరూపిం చింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం.సార్థకతను ప్రపంచవ్యాప్తం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను సినిమా పరదా ద్వారా బలంగా వివరిస్తూ, ఆస్కార్ పురస్కారాన్ని అందుకున్న సినిమా "అనోర". ఈ చిత్రం, ఒక యువతి జీవితంలోని కఠినమైన వాస్తవాలను ప్రతిబింబిస్తూ, సామాజిక అసమానతలు, లింగ అన్యాయాలు మరియు మహిళలపై సాంస్కృతిక పరిమితులను దృఢంగా విమర్శిస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా, ఈ చిత్రం యొక్క సందేశం ప్రపంచానికి ఎలా ప్రేరణనిస్తుందో పరిశీలిద్దాం. ఈ చిత్రం యొక్క కథానాయిక "అనోర", ఒక వేశ్యగా జీవితాన్ని గడిపే మహిళ ద్వారా, స్త్రీలు ఎదుర్కొంటున్న సంక్లిష్ట సామాజిక-ఆర్థిక సమస్యలను వివరిస్తుంది. చిత్రకర్తలు, ఆమె పాత్రను "వివక్షతకు గురైన వ్యక్తి"గా చిత్రించకుండా, బదులుగా సమాజం యొక్క విఫలమైన వ్యవస్థలపై దృష్టి పెట్టారు. ప్రతి దృశ్యం ద్వారా, దారిద్ర్యం, లింగ అసమానత, మానవ హక్కుల ఉల్లంఘన వంటిఅంశాలు తెరపై నిష్కాక్షిగా వివరించబడ్డాయి. మహిళాసమస్యలకు ప్రతిబింబం.ఈ చిత్రం యొక్క ప్రధాన థీమ్ "మహిళా శరీరం మరియు పనిపై సమాజం యొక్క నియంత్రణ,ఆర్థిక బలహీనత వల్ల మహిళలు అనివార్యంగా అప్రతిష్టాత్మక మార్గాలను ఎంచుకోవలసి వస్తుంది. వేశ్యావృత్తిని "నీతిబాహ్యమైనది"గా నిర్వచించే సమాజం, కానీ అదే సమాజం దారిద్ర్యం మరియు లింగ వివక్షత వంటి మూల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతుంది. అనోర యొక్క ఆత్మస్తంభనం మరియు ఆమె పోరాటం, అనేక మహిళల జీవితాలకు ప్రతీక. యునైటెడ్ నేషన్స్ ప్రకారం, ప్రపంచంలో 70% మహిళలు ఏదో ఒక రూపంలో హింసను ఎదుర్కొంటున్నారు. "అనోర" చిత్రం, ఈ సంఖ్యలకు ఉదాహరణకు, భారతదేశంలో స్త్రీల సాంఘిక-ఆర్థిక హక్కుల కోసం పోరాటాలు, యూరప్లో మానవ తస్కరణ బాధితుల కథలు, లాటిన్ అమెరికాలో లింగభేదాల వ్యతిరేక ఉద్యమాలు %-% ఇవన్నీ చిత్రంలోని థీమ్లతో ఏకీభవిస్తాయి. సామాజిక మార్పుకు ఒక సాధనం."అనోర" వంటి చిత్రాలు సామాజిక చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ చిత్రంలో అనోర పేరుతో " మికే మాడిసన్"ఒక స్త్రీగా, మహిళల అనుభవాలను సునిశితంగా చిత్రించారు. సినిమా యొక్క శిల్పం మరియు సందేశం, ప్రేక్షకులను కేవలం వినోదిస్తూ మాత్రమే కాకుండా, ప్రశ్నించడానికి ప్రేరేపిస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం పురస్కారాలు మరియు ఉత్సవాలకు మాత్రమే కాదు, సమాజంలో మహిళల స్థానం గురించి ఆలోచించే రోజు "అనోర" వంటి చిత్రాలు, మన సామూహిక బాధ్యతను గుర్తుచేస్తూ, మార్పు కోసం పిలుపునిస్తాయి. ప్రతి మహిళకు స్వాతంత్ర్యం, గౌరవం మరియు సమాన అవకాశాలు అందే వరకు, ఈ పోరాటం కొనసాగాలి.

"అనోర" సినిమా, మహిళల శక్తి మరియు సవాళ్లను ప్రతిబింబిస్తూ, ఆస్కార్ విజయం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. మహిళా దినోత్సవం సందర్భంగా, ఇది మనల్ని మళ్లీ ప్రశ్నించేలా చేస్తుంది: "మనం ఎంత మారిపోయాము? మరియు ఇంకా ఎంత మారాలి?" ఎలాంటి మార్పులు తీసుకొస్తే ప్రపంచవ్యాప్తంగా మహిళల జీవితాలు వెలుగులను నింపవచ్చు అనే విధంగా ప్రపంచ స్థాయిలో అన్ని దేశాలు మహిళలలో వచ్చిన చైతన్యాన్ని గుర్తించి వారికి కావాల్సిన సామాజిక సమానత్వం కల్పించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది.

(అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా)



పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

# అడుగంటుతున్న భూగర్భ జలాలు..

- ఆగమౌతున్న అన్నదాతలు!
- నీరు లేక ఎండిపోయిన పొలాలు..
- పశువులను మేపుతున్న రైతులు!!



**కనగల్లు, మార్చి 8 (జనం సాక్షి) :** కనగల్లు మండలంలోని పొనుగోడు గ్రామ పక్కనుంచే ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ నుంచే కృష్ణమ్మ ప్రవహిస్తున్నప్పటికీ ఈ గ్రామ రైతులకు కృష్ణా సాగు నీరు అందక అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. బావులు పూర్తిగా ఎండిపోవడం, బోర్లలో చాలీచాలని నీటితో తమకున్న కొద్దిపాటి పొలాలలో వరి నాట్లు వేసిన, ఎండలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి, వేసిన వరి పొలాలు ఎండిపోయి, నెర్రెలు పట్టి చేసేది లేక పశువులను మేపుకోవలసిన పరిస్థితి దాపురించింది. ఎండిపోగా మిగిలిన వరి పంటను కాపాడుకోవడానికి రైతులు నాన్న తంటాలు పడి వేల రూపాయలు ఖర్చుపెట్టి బోర్లు వేసుకోవడం ఒకవేళ పడిన అరకోర నీరు రావడం, పడకపోతే వేల రూపాయలు మట్టి పాలవుతుండడంతో ఆ రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరుగుతుంది. పాలకులు ఎన్నికల సమయంలో ఆ గ్రామ రైతులకు, ప్రజలకు ఎన్నోసార్లు హామీలు ఇచ్చిన ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ఎమ్మార్పీ ప్రధాన కాలువ నుండి ఊర చెరువులోకి లిఫ్ట్ ద్వారా నీటిని నింపడానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చొరవ చూపి ఇరిగేషన్ అధికారులతో కొలతలు వేయించి ప్రతిపాదనలు పంపినప్పటికిని నిధుల కొరత కారణంగా అట్టి ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి కావడం ఇరిగేషన్ మంత్రి ఈ జిల్లా వాసి అయినందున, మంత్రి ముందున్న ప్రధాన సమస్య లిఫ్టుకు నిధులను మంత్రిని ఒప్పించి 6 కోట్ల 83 లక్షల రూపాయలను మంజూరి చేయించడం త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ప్రాథమిక సమాచారం.

### అప్పులు మిగిలాయి

నాకు ఉన్న నాలుగు ఎకరముల పొలంలో వరి పంటను నాటు వేసినాను, నేను నాటు వేసిన సమయంలో బోరు మంచిగానే నీటిని అందించింది. వేసవి రావడం ఒక్కసారిగా నా బోర్లు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో చేతికొచ్చిన పంటను తిరిగి కాపాడుకోవడానికి మరో బోర్ వేసిన చుక్కనీరు రాలేదని వేసిన పంట నిలువునా ఎండిపోయి, నాకు అప్పులు మిగిలిపోయాయని రైతు చాడ వెంకటేశం పొనుగోడు కన్నీరు తీస్తూ తన ఆవేదనను వెలిబుచ్చారు.

**చాడ వెంకటేశం, రైతు**

పొలాన్ని చూసి గుండె బరువెక్కింది..
నాకు పురాతన నుంచి బావి ఉందని, అందులో ఎప్పుడు మూడు కోళ్ల లోతు నీరు నిల్వ ఉండేదని అది చూసి నాకు ఉన్న ఎకరం పొలం నాటు వేసినాను. గత సంవత్సరం వర్షాలు సరిగా పడకపోవడంతో భూగర్భ జలాల జడ లేక ఎండల తీవ్రతతో బావి పూర్తిగా ఎండిపోయింది. అందుబాటులో నీటి వసతి లేకపోవడంతో పొలానికి నీరు అందక ఎంతో ఖర్చు పెట్టి నాటేసిన పొలం కళ్ళముందే ఎండిపోతున్న పొలాన్ని చూసి నా గుండె బరువెక్కిందని చేసేది లేక పశువులను మేపుతున్నానని రోదిస్తూ రైతు జోగు గిరినాథ్ పొనుగోడు తన బాధను తెలియజేశారు.

**జోగుగిరినాథ్, రైతు**

### త్వరలో పనులు ప్రారంభిస్తాం..



మా గ్రామ ఊర చెరువులోకి లిఫ్ట్ కావాలని ఎన్నోసార్లు విన్నతులు విన్నవించుకున్నామని, ప్రస్తుతం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవ చూపి మా చెరువుకు 6కోట్ల 83 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందని, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కలిసి త్వరలో పనులు ప్రారంభిస్తాం.

**మెరుగు శివయ్య, మాజీ సర్పంచ్ పొనుగోడు**

## ఆదర్శ యువ మహిళ రైతుగా మీసాల స్వాతి



**గరిడేపల్లి, మార్చి 8 (జనం సాక్షి) :** గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన మీసాల జాన్ కుమార్ అన్నపూర్ణ దంపతులకి ఇద్దరూ కుమార్తెలు చిన్న కూతురు మీసాల స్వాతి ఈమె చిన్నప్పటినుండే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చురుకుగా విద్యను అభ్యసించి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ పాఠశాలలో అనంతరం బిటెక్ పూర్తి చేసి బిఏ ఎల్ ఎల్ బి చదువుతూనే తన సొంత గ్రామంలో ఉన్న వారి పొలాన్ని తానే స్వయంగా ట్రాక్టర్ తో దున్నుతూ వ్యవసాయం చేస్తూ ఇంకా తన నివాసంలో ఎన్నో రకాల వృక్షాలను రకరకాల పూల చెట్లతో పాటు ఆయుర్వేదిక్ చెట్లను పెంచి ఒక యువ వృక్ష శాస్త్రవేత్తగా పేరు గావించడం జరిగింది. ఒక ఆదర్శ రైతుగా తన 18 సంవత్సరాల అతి చిన్న వయసులోనే వ్యవసాయంపై ఎంతో మక్కువతో తన నాన్నతో పాటు చేదోడువాదోడుగా తన సొంత పొలంలో ట్రాక్టర్ తో పొలం దుక్కులు దున్నుతూ వరాలు చెక్కుతూ నాటు వేస్తూ ఇలా ఎన్నో రకాల పురుషునికి తగ్గట్టుగా దీటుగా మహిళలమయిన మేము దేనిలో తక్కువ కాదు అంటూ వ్యవసాయాన్ని చేసి చూపించిన ఘనత మీసాల స్వాతికి దక్కిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి మీసాల స్వాతి బీటెక్ అనంతరం ఖాళీగా ఉండకుండా హైదరాబాద్ ఎల్.ఎల్.బి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో లా కాలేజీలు తన విద్యాభ్యాసం చదువుతూనే ఇటు తల్లిదండ్రులకు తన చదువు నేర్పిన గురువులకు ఎంతో పేరు ప్రఖ్యాతలు గావిస్తూ ఎన్నో ప్రశంసలు పొందడం చాలా సంతోషంగా ఉందని కల్మలచెరువు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు బంధువులు స్నేహితులు అభినందనలు కురిపించారు.

## మహిళలు ఆదర్శంగా నిలవాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 8 (జనం సాక్షి) :** మహిళా పోలీసులు తమ విధి నిర్వహణలో గొప్పగా రాణిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నారాయ ణపేట జిల్లాలో ఉన్న మహిళ పోలీసులు, డిపిఓ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్‌తో శనివారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మహిళ పోలీసులచే కేక్ కట్ చేయించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ ప్రస్తుత రోజుల్లో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని, మహిళలకు ఓర్పు, సహ నం, పట్టుదల ఎక్కువ అని ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడి ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో జిల్లా పోలీస్ శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా ఇంట్లో మహిళ బాగా చదివితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం మహిళ లు ఇంట్లో పని చేస్తూ కూడా తమ విధి నిర్వహణలో రాణి స్తున్నారని చెప్పారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మహిళా పోలీ సులకు విధి నిర్వహణలో ఉన్నప్పుడు గాని పోలీస్ స్టేషన్లో గాని పని చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నా యా అని అడిగి తెలుసు కున్నారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పరి ధిలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఉంది అని అందులో కంప్లైంట్ చేయ వచ్చని మహిళా పోలీసులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీ లింగ య్య,ఆర్ ఐ. నరసింహ, మహిళ ఎస్సైలు స్వాతి, సునిత, రేవతి, గాయత్రి, మహిళ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

- సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికారిక సంస్థ చైర్మన్ కే. అనిత

**దేవరకొండ, మార్చి 8 (జనం సాక్షి) :** బాలికలు, మహిళలు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలనీ దేవరకొండ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సేవా అధికారిక సంస్థ చైర్మన్ కే. అనిత, మహిళా న్యాయ వాదులకు,కోర్ట్ సిబ్బందికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా సంస్థ అధికారిక చైర్మన్ కే. అనిత మాట్లాడుతూ స్త్రీలకు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా సమాన హక్కులను రాజ్యాంగం కల్పించిందనీ, మహిళల కోసం భారత ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకు రావడం జరిగిందనీ అన్నారు. బాలికలు,మహిళలు,ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో,పట్టుదలతో చదివితే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని, భయం వీడితే విజయం సొంతం అవుతుందని అన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేర మని, వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని,పోలీసు అనుబంధ శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించి బాల్యవివాహాలను పూర్తిగా ఆపాలన్నారు. ప్రతి మగాడి విజయం వెనక ఓ ఆడది ఉంటుందంటారు ఏమో తెలీదు గాని ప్రతి మహిళా విజయం వెనక కూడా ఓ తండ్రి భర్త,అన్న,తమ్ముడు, ఏదో రూపంలో కచ్చితంగా ఉంటారని తెలిపారు.ప్రిన్సిపల్



జూనియర్ సివిల్ జడ్జ్ పి రవీందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కెవిఎస్ హరీష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, న్యాయవాదులు లోహిత్ రెడ్డి,ఏ జి పి రమాశంకర్, మహ్మద్ శోకత్ అలీ, ఉప్పల రమేష్, వనం జగదీశ్వర్, ఉమామహేశ్వర్, ఈడెం రవి కుమార్, సి వి భాస్కర్,మహిళా న్యాయవాదులు దుర్గ పుష్పలత, ఎర్ర కృష్ణ జంబో తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రామిక మహిళల పోరాటంతోనే హక్కులు

- ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ

**వనపర్తి టౌన్, మార్చి 8 (జనంసాక్షి) :** శ్రామిక మహిళల పోరాటంతోనే మహిళలకు హక్కులు వచ్చాయని ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేతేపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీగా పనిచేసిన కళావతమ్మను మహిళా నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రపంచం పలు దేశాల్లో కారా?నాలు, షాపుల్లో పనిచేసే శ్రామిక మహిళలు ఓటు హక్కు కోసం, 8 గంటల పరిధిలో కోసం, సమాన వేతనం కోసం అనేక ఏళ్లుగా పోరాటం సాగించి విజయం సాధించారన్నారు. 1975 మార్చి 8ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. నాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచినా నేటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. 8 గంటల పని దినం సాధించుకున్నా, మళ్లీ 12 గంటలకు పెంచాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత లేదన్నారు. హత్యలు అత్యాచారాలు వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మహిళా సాధికారికత కోసం మహిళలు పోరాడాలని అందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మహిళల హక్కుల కోసం జరిగిన ప్రపంచ పోరాటాలు, విజయాలను వివరించారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, కల్పన నాయకులు శ్రీదేవి, చెన్నమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, జయశ్రీ, సుమిత్ర, లావణ్య, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అంతరాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 8 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో అంతర్రాష్ట్ర దొంగల ముఠా కు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మహారాష్ట్ర, నాందేడ్ జిల్లా, నర్సి పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్, ఇస్మాయిల్, మరియు షేక్ వాజిద్ అనే ఇద్దరు వ్యక్తులు గత రెండున్నర మూడు సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణంలో మరియు దేవునిపల్లి ఏరియాలలో వివిధ ఇండ్లలో దొంగతనాలు చేస్తూ,దొంగతనం చేసిన సొత్తుని దెగ్లూర్ ఏరియా లో వ్యక్తులకు అమ్మినారని,దాదాపుగా 30-40 ఇండ్లలో తాళం పగలగొట్టి దొంగతనాలు చేసినట్టుగా ఒప్పుకున్నారని,శనివారం ఉదయం కామారెడ్డికి దొంగతనం చేయు నిమిత్తమై వచ్చిన వీరిని, రైల్వే స్టేషన్ ఏరియా లో, వీరిని అదుపులోనికి తీసుకొని దొంగతనం చేసిన ఆభరణముల రికవరీ, చేసి మిగతా వారిపై తదుపరి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ, అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంగలని పట్టుకోవడంలో కామారెడ్డి సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఉస్మాన్, సిబ్బంది సురేందర్, రవి, గణపతి, శ్రవణ్, రాజేందర్, కిషన్ లు, పట్టణ సీఐ, రూరల్ సీఐ, రూరల్ ఎస్ఐ లు, సిబ్బంది కష్టపడి, ఆధారాలతో సహా పట్టుకున్నందుకు జిల్లా ఎస్పీ ఏఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

## 140 మందికి ఉచిత ఆపరేషన్లు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు



**కృష్ణ, మార్చి 8 (జనం సాక్షి) :** కృష్ణ మండలంలోని కున్సి, గుడెబల్లూర్ గ్రామాంలో మక్తల్ ఎమ్మెల్యే డా వాకిటి శ్రీహరి సేవాసమితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందూరు రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి వాళ్లు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరంలో పరీక్షలు చేయించి అనంతరం కంటి ఆపరేషన్ కొరకు- కున్సి శిబిరం లో సుమారు 60 మంది, గుడెబల్లూర్ శిబిరంలో సుమారు 80 మంది వృద్ధులను, మహబూబ్ నగర్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి , ఆపరేషన్ విజయవంతంగా చేయించి తిరిగి కున్సి, గుడెబల్లూర్ గ్రామానికి తీసుకొచ్చారు . ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్, ఉచితంగా పంపిణీ చేశారు. కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి యాజమాన్యం సిబ్బందికి, ముఖ్యంగా ఈ కార్యక్రమం కృష్ణ మండలంలో నిర్వహించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి, అలాగే సేవ సమితి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సభ్యులు, కృష్ణ మండల సమస్త గ్రామ ప్రజలు, తరపున, కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుపున, కృష్ణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, పల్లె సురేష, ధన్యవాదాలు తెలిపారు.

## నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలి



**న్యాల్‌కల్, మార్చి 8 (జనం సాక్షి) :** వేసవిని ఎదుర్కొందాం.. ప్రతి కుటుంబానికి త్రాగునీరు శుద్ధి జలం అందిద్దాం.. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నీటి వనరులను వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్ కౌలాస్ సూచించారు. శుక్రవారం న్యాల్ కల్ మండలంలోని రేజింతల్ గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామ సభలో ఎంపీడీఓ, ఎంపీ ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది హాజరై గ్రామస్తులతో ప్రభుత్వ పథకాల అమలుపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారు తప్పనిసరిగా గ్రామంలో 60 గురు కూలీలు తప్పకుండా 100 రోజుల పాటు పనిచేయాలని ఎంపీడీఓ సూచించారు. గ్రామంలో కొరవడిన నిర్వహణ, ఇష్టారీతిగా నీటిని వృధా చేయడం, సకాలంలో మరమ్మత్తులు చేపట్ట లేకపోవడం వంటి కారణాలతో గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. నీటి ఎద్దడిని తీర్చేందుకు వెంటనే అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇంటి పన్నులను చెల్లించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా దృష్టి సారిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి అరుణ జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక వాహనాలకు టోల్ మినహాయించాలి



**తూప్రాన్, మార్చి 8 (జనం సాక్షి) :** తూప్రాన్ టోల్ వద్ద స్థానిక మండలాలకు చెందిన వాహనాల యజమానులకు మినహాయింపు ఇవ్వాలని ప్లాజా మేనేజర్ యాకూబ్ కు భారతీయ జనతా పార్టీ తూప్రాన్ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి తూప్రాన్ చుట్టుపక్కల గ్రామాల నివాసితులకు చెందిన వాహనాలను టోల్ ఛార్జీల నుండి మినహాయించాలని జానకిరామ్ గౌడ్ చెప్పారు. ఈ వాహనాలు ప్రధానంగా స్థానిక ప్రాంతంలోనే నడుస్తున్నందున, టోల్ ఫీజులు విధించడం వల్ల యజమానులపై ఆర్థిక భారం పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి విట్టల్ మాజీ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్ కార్తీక్ గౌడ్ రాస్మల్ల వెంకట్ సంతోష్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి



- తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, మార్చి 8 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గ్రామ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఒక ప్రైవేటు హోటల్ దగ్గర గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలు చెప్పేటప్పుడు మంత్రి ఓపికతో విన్నారు. ఇటీవల సి.సి రోడ్లకు, మురుగు కాల్వల నిర్మాణం కోసం, మిషన్ భగీరథ త్రాగునీరు పైప్ లైన్ నిర్మాణం పనులకు కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సింగోటం గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింక్ కాలువ నిర్మాణాలను త్వరగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. గ్రామంలోని రైతుల పంటలకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు ఇవ్వాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు చెప్పిన సమస్యలను ఓపికతో విన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని త్రాగునీరు సాగునీరు సమస్యలు లేకుండా చూడాలని చరవాణి ద్వారా అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహా, మాజీ జడ్.పి.టీ.సి కృష్ణ ప్రసాద్, వెంకట రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరు పట్టణానికి ఏమైంది..?

- ఒకపక్క పొగ, మరోపక్క దుమ్ము
- ప్లాస్టిక్ వ్యర్థాలతో ముప్పు..
- కలుషిత పట్టణం కలత చెందుతున్న ప్రజలు పరిష్కారం ఎక్కడ?
- పర్యావరణం ప్రమాదం ఆరోగ్యానికి విఘాతం



**మణుగూరు, మార్చి 8 (జనం సాక్షి) :** మణుగూరు పట్టణానికి ఏమైంది ఒకపక్క పొగతో మరోపక్క దుమ్ము ధూళి తో కప్పేస్తుంది. గత కొద్ది రోజుల నుంచి ఉపరితల గనులలో నుంచి వచ్చే దుమ్ము దూళి తో నిండి పోయింది,అడవి అంతా అగ్నికి ఆహుతై పట్టణాన్ని పొగతో నింపేస్తుంది. పట్టణ ప్రజలు దుమ్ము పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో పట్టణ ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. మణుగూరు పట్టణంలో గత కొంతకాలం నుంచి ఊపిరితిత్తుల, గుండె జబ్బులతో రోజురోజుకు మరణాల సంఖ్య పెరుగుతోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు నియంత్రించకపోతే మరణాల సంఖ్య విపరీతంగా పెరిగే అవకాశం ఉంటోంది.

### కాలుష్య భూతం

బహిరంగ ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయటం వల్ల గాలి కాలుష్యంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. వాహనాల నుండి వెలువడే పొగతో కార్బన్ మోనాక్సైడ్ నైట్రోజన్ ఆక్సైడ్ తో అనారోగ్యాలు ,పట్టణంలో పెరుగుతున్న వాహనాల మోత రాత్రి వేళలో ట్రాక్టర్ల చేస్తున్న శబ్దాలతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఓబి కంపెనీల బ్లాస్టింగ్ వల్ల గోడలు బీటలు వాడుతున్నాయి. నల్లటి దుమ్ము ధూళితో ఇంటిని కప్పి వేస్తున్నాయి. తెలియకుండానే ఎవరికి వారు ఆక్సిజన్ కంటే ఎక్కువగా పీల్చుకుంటున్నారు. హైపవర్ కెమికల్‌తో నిబంధనలకు మించి లోతుగా డ్రిల్ చేసి బ్లాస్టింగ్ చేయడం వల్ల అధిక దుమ్ము ధూళితో పాటు ఇంటి గోడలు పగులుతున్నాయి. పరిశ్రమల కారణంగా సల్ఫర్ డయాక్సైడ్ ఫైన్ పార్టీకులేట్ మేటర్ విపరీతంగా పెరిగిపోయి గుండె ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దుమ్ము ధూళి సిమెంటు ఇసుక రేణువుల వల్ల అలర్జీలు శ్వాస కోశ వ్యాధులు, కంటి సమస్యలు పెరిగి మరణాలకు కారణమవుతూ కాలుష్య భూతం చొరబడి ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తోంది.

### ప్లాస్టిక్‌తో ముప్పు

ప్రజల్లో అజాగ్రత్త నిర్లక్ష్యం ఇష్టానుసారంగా ఎవరికి వారు ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారు. దీని వల్ల మానవ ఆరోగ్యం, జీవనశైలి పై పలు రకాల ప్రభావాలు కనిపిస్తాయి మైక్రో ప్లాస్టిక్ కాలుష్యం ప్లాస్టిక్ దహనం వల్ల వెలువడే విష రసాయనాలు శరీరానికి హానికరం. ప్లాస్టిక్ సంచులలో ఎక్కువ కాలం నీరు పాలు ఆహార పదార్థాలు నిల్వ వల్ల పేగు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తాయి. ప్లాస్టిక్ చెత్తాచెదారం మైక్రో ప్లాస్టిక్ నీటిలో ఆహారంలో కలిసి విషతుల్యాలుగా మారుతున్నాయి. దీనివల్ల పిల్లల్లో ఎదుగుదల లోపించడం, గర్భసంచి సమస్యలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెప్తున్నారు.

### భవిష్యత్తులో ఆరోగ్య ముప్పు

దుమ్ము ధూళి, పొగ, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్తులో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై తాగడానికి మంచినీరు దొరకని పరిస్థితి వస్తుంది. చేపలు, పక్షులు జంతువులపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. వర్షపు నీటిలో ఉన్న ప్లాస్టిక్ దూళి వల్ల నీటిలోని కణజగుణాలు తగ్గిపోతాయి. మట్టిలో ప్లాస్టిక్ చేరి వ్యవసాయ ఫలదీకరణ శక్తి తగ్గిపోతుంది. గాలి లో పొగ మంచు ఏర్పడి దృశ్యమానత తగ్గిపోతుంది. ప్రస్తుత కాలుష్యం స్థాయి ఇలానే కొనసాగితే అస్తమా, బ్రాంకటిస్ శ్వాస కోశ క్యాన్సర్, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు గర్భసంచి సమస్యలు, చిన్న పిల్లలకు రక్తంలో విషతుల్యాలు చేరి మెదడుకు హాని కలిగే జబ్బులు వచ్చి ప్రజలు అనారోగ్యానికి గురవుతారు.

నివారణ మార్గాలు బహిరంగ ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడాన్ని నియంత్రించాలి.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్ బదులుగా సహజ పద్ధతుల్లో ఉన్న ఉత్పత్తులను ఉపయోగించాలి. రాత్రి వేళలో ప్రధాన రహదారిలో తప్ప మిగతా చోట వాహనాలు నడపడం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. దుమ్ము నియంత్రణ కోసం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి దుమ్ము ఉన్నచోట నీరు పిచికారి చేయాలి. స్వచ్ఛమైన గాలి నీటి కోసం చెట్లు, ఉద్యానవనాలు పెంచాలి. పునర్వినియోగ ప్లాస్టిక్ పెంచాలి. కలుషిత నీరు, ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.

## 50 ఏళ్లుగా లయోలా పాఠశాలలో విద్యను అందించడం అభినందనీయం

- మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి
- ఘనంగా లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు




**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 8 (జనంసాక్షి) :** 50 ఏళ్లుగా లయోలా పాఠశాలను నిర్వహించి విద్యను అందించడం గొప్ప విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.శనివారం లయోలా స్కూల్ లో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 1975–2025 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.చిన్ననాటి లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు కలుసుకొని సంతోషాలు పంచుకోవడం అభినందనీయమని అన్నారు.బాల్యం నాటి మధుర క్షణాలను జ్ఞాపకాలను గుర్తు చేసుకోనేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని అన్నారు.లయోలా పాఠశాలలో మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతో మందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని అందిస్తూ మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం.జావీర్ అమల్, జి.కృపారావు, పి.ఆనందరావు, వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్.శంకర్, వి.సైదిరెడ్డి, బి.పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైదిరెడ్డి,మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని కార్మికుడు బలవన్మరణం




**హత్నూర, మార్చి 8 (జనం సాక్షి) :** ఉరి వేసుకుని కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామ శివారులో గల ఎపిటోరియా యూనిట్-1 ఫార్మా పరిశ్రమ సమీపంలోని లేబర్ గదిలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ రాష్ట్రం,బర్దనూర్ జిల్లా,టకుపుకూర్ గ్రామానికి చెందిన బనేశ్వర్ ముర్మ (22) గత కొంత కాలంగా లేబర్ రూంలో అద్దెకు ఉంటూ ఎపిటోరియా యూనిట్-1 ఫార్మా పరిశ్రమలో కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు.శుక్రవారం డ్యూటీ ముగించుకుని అందాజ రాత్రి 8 గంటలకు తోటి కార్మికులతో కలిసి అద్దె రూంల వద్దకు వెళ్లారు.గదిలో ఒంటరిగా ఉంటున్న బనేశ్వర్ టవల్ తో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ విధులకు వెళ్లేందుకు తోటి కార్మికులు బనేశ్వర్ రూమ్ వద్దకు వెళ్లి చూడగా బనేశ్వర్ ఫ్యానుకు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు.కిందికి దింపి పరిశీలించగా అతడు అప్పటికే చనిపోయి ఉన్నాడు.మృతుడి అన్న మనతోష్ కుంభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

### వాటర్ హీటర్‌లో చేయి పెట్టి బాలుడు మృతి

**మల్దకల్, మార్చి 8 (జనంసాక్షి) :** మండలంలోని ఉలిగపల్లి గ్రామంలో శనివారం ఉదయం కురువ నాగేంద్ర కుమారుడు కురువ పవన్ కుమార్ (8)విద్యార్థి బకెట్‌లో నీళ్లు వేడిచేయుటకు పెట్టిన వాటర్ హీటర్ బకెట్‌లో చేయి పెట్టాడు. కరెంట్ షాక్ గురై వెంటనే అతడిని చూసి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## రైతుల కల త్వరలోనే సాకారం చేయనున్న ఎమ్మెల్యే పాయం

- సీతారామ ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదలకు సన్నాహకాలు
- 500 ఎకరాలకు పైగా పొలాలకు సాగునీరు
- దోమల వాగు ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, మార్చి 8 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో ఇటీవల ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని దోమల వాగు ప్రాంతం పరిధిలోని రైతుల వినతి మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతుల కల త్వరలోనే సహకారం చేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం మణుగూరు ప్రజాభవన్లో ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. తక్షణమే స్పందించి ఇరిగేషన్ శాఖ ఈ ఈ తో చర వాణి ద్వారా మాట్లాడి ఈ ప్రాంత రైతులకు తక్షణమే నీరు విడుదల చేయాలని ఆదేశించారు. రేపు సోమవారం లేదా మంగళవారం తానే స్వయంగా వచ్చి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి నీరు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీరు విడుదల అయితే ఈ ప్రాంతం లోని రైతులందరూ కు నీటి సమస్య తీరుతుంది. గ్రౌండ్ లెవెల్‌లో వాటర్ నిలువ ఉండటం వల్ల పంట పొలాలు అధిక దిగుబడులు వచ్చేందుకు అవకాశం ఉంటుందని పలువు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బాదం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, రహీంఖాన్ పలువు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో గద్వాల చేనేత జరీ చీరలు ప్రదర్శన



**గద్వాల్ రూరల్, మార్చి 8 (జనంసాక్షి) :** రాష్ట్రపతి భవన్ ఢిల్లీ నందు సౌత్ ఇండియా ఎగ్జిబిషన్‌లో గద్వాల చేనేత జరీ చీరల ప్రదర్శన అమృతకా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో ఏర్పాటు అయిన హస్తకళలు, హ్యాండ్లూమ్, అథెంటిక్, సౌత్ ఇండియా ఫుడ్,ఎగ్జిబిషన్లో తెలంగాణ రాష్ట్రం నుండి జోగులాంబ గద్వాల జిల్లా లో ఉత్పత్తి అయిన జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన గద్వాల చేనేత జరీ చీరలను పరిశీలిస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ఈ ప్రదర్శనలో గద్వాల ఉత్పత్తిదారులు జెర్రీ చీరల నైపుణ్యతను రాష్ట్రపతికి వివరిస్తున్నారు.

### సోలిపూర్‌లో 34 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్



**ఖిల్లా ఘనపురం, మార్చి 8 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని సోలిపూర్ గ్రామంలో శనివారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామానికి చెందిన తినేటి సాయికుమార్ రెడ్డి రేషన్ కార్డు హోల్డర్ల నుండి అక్రమంగా బియ్యం కొనుగోలు చేస్తున్నారని సమాచారం మండల నాయబ్ డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్) దుబ్బాక పరమేశ్‌కు సమాచారం రాగ తక్షణమే మండల పోలీసులు , వనపర్తి సివిల్ సప్లైస్ శాఖ సహాయంతో దాడి నిర్వహించారు. దాడిలో 85 ప్లాస్టిక్ బస్తాల్లో నిల్వ చేసిన 34 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని వనపర్తి స్టాక్ పాయింట్‌కు తరలించి భద్రపరిచారు. రేషన్ బియ్యం కొనుగోలు, అమ్మకాలు చట్ట విరుద్ధమైనందున, తినేటి సాయికుమార్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ తన విజ్ఞప్తిలో సంబంధిత అధికారులకు పేర్కొన్నారు. ఖిల్లా ఎస్సై సురేష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి



**వీపనగండ్ల, మార్చి 8 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సంగినేనిపల్లి, గోపాల్ దీన్నే, రంగవరం, గోవర్ధనగిరి గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగినేనిపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా సి.సి రోడ్ల నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. గోపాల్ దిన్నె గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రంగవరం లో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసుకోవడం, 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రంగవరం నాగసానిపల్లి బీటీ రోడ్డు రహదారికి భూమి పూజ చేయడం, గోవర్ధనగిరి నుండి రంగవరం గ్రామం వరకు 90 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రహదారికి భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని అన్నారు.పట్టణానికి పల్లెటూరు పట్టుకొమ్మలని చెప్పిన గాంధీజీ మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయలకే సబ్సిడీ ద్వారా వంట గ్యాస్ ఇస్తున్నామని అన్నారు. గ్యాస్ సబ్సిడీ పొందని మహిళలు వెంటనే ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వివరాలు ఇవ్వాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలకు లేనిపోని అపోహలు కలగజేస్తూ ఆందోళనకు గురి చేయడం సరికాదని హితవు పలికారు. వచ్చే వేసవి కాలంలో గ్రామాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, మండల రైతు బంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, రామిరెడ్డి, కావలి మహేష్, పెంటయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ మార్కెటింగ్ ముసాయిదాను రద్దు చేయాలి




**మల్దకల్, మార్చి 8 (జనంసాక్షి) :** సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా శనివారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రైతంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గోపాల్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని, మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ అమల్లోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలియజేశారు. విద్యుత్ సవరణ బిల్లుని రైతు సంఘాలతో చర్చించకుండా పార్లమెంటులో ప్రవేశపెట్టనని రాతపూర్వకంగా హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కింది. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులలో కోత విధించిందని, ఎరువుల సబ్సిడీలో తగ్గింపు చేసిందని ధరల స్థిరీకరణ నిధి పెంచలేదని,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతాంగానికి ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టలేదని అన్నారు.మార్కెట్ విధానాన్ని అమలు చేయమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పార్లమెంటులో దీన్ని వ్యతిరేకించాలని మాట్లాడారు.2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని,డిమాండు చేశారు.గట్టు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి,జూరాల ప్రాజెక్టులో పూడిక తీసివేయాలి,ఆర్డీఎస్ 15 టీఎంసీల వాటా చివరి ఆయకట్టువరకు నీళ్లు పారించాలి.ధర్నాలో రైతాంగ సమితి జిల్లా నాయకులు రామరాజు,బహుజన రాజ్యసమితి జిల్లా నాయకులు వినోద్ కుమార్,రాజన్న, వెంకటన్న,నరసింహులు, బుడ్డన్న,రామకృష్ణ తదితర రైతులు పాల్గొన్నారు.

# నామరూపాల్లేని నాణ్యత..!

బిచ్కుంద, మార్చి 08 (జనంసాక్షి)





**కేరింగ్ లేని క్యూరింగ్.. రోజుల్లోనే క్రాకింగ్స్**

**సీసీ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ల కల్తీ 'మాల్'**

**జుక్కల్ నియోజకవర్గంలో అన్నిచోట్లా ఇదే తంతు**

**ఎమ్మెల్యే, అధికారుల కండ్లుగప్పి గుత్తేదార్ల ఇష్టారాజ్యం**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణాల్లో గుత్తేదార్ల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. ఎమ్మెల్యే, అధికారుల కండ్లుగప్పి నాసిరకపు పనులతో మమ అనిపిస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మూణ్నాళ్ల ముచ్చటగానే ముగిస్తున్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతీ గ్రామానికి ఐదు, మరి కొన్ని గ్రామాల్లో పది లక్షల రూపాయలు.. ఇలా మొత్తం నియోజకవర్గంలో సుమారు 10 కోట్ల రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం నుండి సిసి రోడ్ల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరయ్యాయి. ఈ సీసీ రోడ్లను గ్రామపంచాయతీ అధికారులు పనులు నిర్వహించాల్సి ఉండగా.. కొందరు నాయకులు, అధికారులు కలిసి కమీషన్లకు కక్కుర్తిపడి కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పారు. దీంతో పర్యవేక్షణ లేకపోవడం వల్ల సీసీ రోడ్డు పనులు నాసిరకంగా వేస్తున్నట్టు జుక్కల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు ఏడ్గి, ఖండెబల్లూర్ గ్రామాల్లో మంజీరా నది ఇసుక కాకుండా కలువల్లో ఉన్న నాణ్యత లేని ఇసుకను రోడ్డు పనుల్లో వాడుతున్నట్టు స్థానికుల ద్వారా తెలిసింది. అదేవిధంగా అవసరం మేరకు సిమెంట్ వాడకుండా క్రషర్లలో లభించే డస్ట్‌ను ఉపయోగిస్తున్నట్టు పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. వరదల్లో కొట్టుకొచ్చిన నాసీరకం నల్ల మట్టి కలిసి ఉన్న ఇసుకను, దస్టును ఉపయోగిస్తున్నారని స్థానిక పంచాయతీ రాజ్ అధికారులకు కూడా తెలియజేసినట్టు యువకులు చెబుతున్నారు. అయితే అధికారుల నుంచి స్పందన లేదని వారు వాపోతున్నారు. ఏడ్గి, ఖండెబల్లూర్‌తో పాటు ఇదే విధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు ముగిస్తున్నారని స్థానికుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది.

వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుగా కనీసం రెండించుల మందం చిక్స్ వేయాలి. దానిమీద సీసీ రోడ్లకి వాడే కవర్ పరిచి సిసి రోడ్డును ఏడు ఇంచుల మందం కాంక్రీట్ మిశ్రమంతో నిర్మించాలి. కానీ దాదాపు అన్ని గ్రామాల్లో ఇందుకు భిన్నంగానే జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రోడ్డు పోసిన కొన్ని రోజుల్లోనే పగుళ్లు (క్రాకింగ్స్) వస్తున్నాయని, ఒక్కో గ్రామంలో ఇలా లక్షల రూపాయలు వృథాగా మారుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా నీటితో క్యూరింగ్ చేయటం లేదని తెలుస్తోంది. సదరు రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ (నాయకుడు)ను అడిగితే 'మీరు ఏమన్నా చేసుకోండి. ఎవ్వరికైనా చెప్పుకోండి' అంటూ బినామీ కాంట్రాక్టర్ దుర్భాషలాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధి కారులు రోడ్ల పనులపై పర్యవేక్షణ పెంచాల ని, ప్రజాధనాన్ని వృథాకాకుండా అరికటా లని, నాణ్యత పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మగాడి విజయం వెనుక స్త్రీ ఉండాల్సిందే..!

**ప్రముఖ గాయని మధు ప్రియ**

**"రజనీ ఫెర్టిలిటీ సెంటర్"లో ప్రముఖ గాయని మధుప్రియ చే లక్కీడ్రా**

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) :



ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే, ప్రతి మహిళ శక్తి వెనుక పురుషుడి హస్తం తప్పనిసరి అని ప్రముఖ గాయని మధు ప్రియ అన్నారు. శనివారం రోజు స్థానిక రెనే మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో రజని సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... సృష్టికి మూలం అమ్మ అని, ఆడ తనమో అందాల ఆనంద పౌర సమాజ నిర్మాత అని తెప్పాల్సిన పని లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రతి ఏట ఒక ప్రత్యేక ఉచిత ఫర్టిలిటీ సేవలు పొందడానికి అర్హులైన 10 మందిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసుకొని లక్షల విలువైన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా కల్పిస్తున్న రెనే ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, డైరెక్టర్ డాక్టర్ రజనీ ప్రియదర్శిని దంపతులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాట, పాట కలగలిపి అమ్మ గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య సేవలు పొందే పది మందిని లక్కీడిప్ ద్వారా 348 మందిలో 10 మందిని ఎంపిక చేసారు. డా. రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ... తమ అత్త పేరిట ప్రతి ఏట 20 లక్షల విలువైన సంతాన సాఫల్య ఉచిత సేవలు అందించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. డా. బంగారి స్వామి మాట్లాడుతూ... చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన సమాజానికి ఎంతో రుణపడి ఉన్నామని, తమ ఆసుపత్రి ద్వారా ఏడాదికి 50 లక్షలకు పైగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మధుప్రియను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సత్కరించారు. డా. కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి సమన్వయకర్తగా నిర్వహించిన ఈ సమావేశంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రవీంద్రా చారి, డీన్ డా.మునీష్ , గుండె వైద్య నిపుణులు డా.దినకర్ తాటిమట్ల , జనరల్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డా.లతీష్ రెడ్డి, నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్? రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ రావును చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

**బండిని ప్రసన్నం చేసుకోవడానికే**

**మంత్రి పొన్నంపై విమర్శలు**

**పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) :



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... రంగులు మార్చే ఊసరవెల్లి కంటే అధ్వానంగా పార్టీలు మారిన మాజీ మేయర్ సునీల్ రావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ ని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు. మాజీ మేయర్ సునీల్ రావు బండి సంజయ్ భజన చేస్తూ.. ప్రసన్నం చేసుకోవడానికి మంత్రి పొన్నం మీద, కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఏద్దేవా చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 19వేల పై చీలుకు ఓట్లు చెడిపోవడం వలన నేడు రోజు బిజెపి అభ్యర్థి గెలిచాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో 119 నియోజకవర్గాలకు గాను కేవలం ఎనిమిది చోట్ల మాత్రమే బిజెపి అభ్యర్థులు గెలిచారని, అది మర్చిపోయిన మాజీ మేయర్ సునీల్ రావు సంజయ్ ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రగల్భాలు పలుకుతున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని, మేయర్ గా పనిచేసిన కాలంలో కరీంనగర్ స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, కేసుల నుండి బయటపడడానికి బండి సంజయ్ కాళ్లు పట్టుకొని బిజెపిలోకి పోయిన మాజీ మేయర్ సునీల్ రావు నేడు కాంగ్రెస్ పార్టీ మీద విమర్శనాస్త్రాలు చేస్తున్నాడని సొంత బిజెపి పార్టీలో ఉన్న కార్పొరేటర్లు మేయర్ సునీల్ రావును వ్యతిరేకిస్తున్న మాట నిజం కాదా? చెప్పాలన్నారు. కరీంనగర్ అభివృద్ధి ప్రదాత కేవలం పొన్నం ప్రభాకర్ ని 2009 నుంచి 2014 వరకు పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడే వరంగల్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్లు రహదారి నిర్మాణం చేపట్టిన మాట నిజం కాదా? బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఏం చేశాడు ప్రజలకు తెలియజేయాలని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. సునీల్ రావు మాటలను చూసి కరీంనగర్ ప్రజానీకం నవ్వుతున్నారే తప్ప అంతకుమించి ఏమీ లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కరీంనగర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, మాజీ కార్పొరేటర్ టేల భూమన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కొలగాని అనిల్, బండి పెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై ఎమ్మెల్యే ఆగ్రహం

బోధన్, మార్చి 8 ( జనంసాక్షి )



బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సోషల్ మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరిద్దరి వ్యక్తుల ద్వారా మీడియా ప్రతినిధులు బద్నాం అవుతున్నారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అధికారులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నారనే విషయాన్ని సోషల్ మీడియా ప్రతినిధులు మర్చిపోయి చిన్న విషయాన్ని భూతద్దం చేసి పెద్దగా రాయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తప్పు చేసిన అధికారులపై ఫిర్యాదు చేస్తే ప్రజాస్వామ్యంలో ఉన్న వ్యవస్థ ద్వారా వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన కోరారు. సోషల్ మీడియా ప్రతినిధులు విచ్చలవిడిగా ఏది పెడితే అది రాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా మారవద్దని సూచించారు. సోషల్ మీడియా ప్రతినిధులపై చర్యలు తీసుకుంటే మిగతా మీడియా ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చేందుకు రావద్దని పరోక్షంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు

రామగుండం (జనంసాక్షి)



: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ రామగుండంలో గత కొంతకాలంగా నిరుపేద కుటుంబ యజమాని దివా క్యాన్సర్ మహమ్మారి బారిన పడి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ ఇబ్బంది పడుతున్నాడు. స్థానికులు మున్నా సమాచారంతో పల్లికొండ రాజేష్ భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమాకు ఈ విషయం గురించి తెలిపారు. వెంటనే స్పందించి వారికి నిత్యవసర వస్తువులను పుర ప్రముఖుల మధ్య అందజేయడం జరిగినది. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న దివా కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని దివాను ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ మహిళలు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమాతో పాటు, మేడం సుమలత, సమాజ సేవకులు రేవతి, సుజాత, ఏఎన్ఎంలు లక్ష్మీ, శ్రీలతలను పుర ప్రముఖుల మధ్య శాలువాతో పల్లికొండ రాజేష్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గున్నాల శ్రీనివాస్, సాదు సత్యనారాయణ, ఎత్రాయి శీను, కలవల శ్రీనివాస్, ఆరుముల్ల సదానందం, బింగీ నరేష్ పల్లికొండ రాజేందర్, మున్న, గారె రవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు హామీతో దీక్ష విరమణ

### గ్రామ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ

వీపనగండ్ల, మార్చి 9 (జనం సాక్షి)



సిపిఎం గోపాల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యం లో గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 7,8 తేదీలలో గ్రామంలోని బస్టాండ్ దగ్గర రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకుని పరిశీలన చేసి, పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి గతంలో మూడు బస్సుల రవాణా సౌకర్యం ఉండేదని,ఇప్పటికి ఒక బస్సు మాత్రమే గ్రామానికి వస్తుందని దీనివల్ల ప్రజలు జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి పనుల నిమిత్తం రవాణా చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామానికి వివిధ సమయాల ప్రకారం మూడు బస్సులు నడపాలని, గోపాల్ దీన్నే నుంచి పుల్గర్ చర్ల, కల్వరాల, గోవర్ధనగిరి గ్రామాలకు లింకు బీటీ రోడ్లు నిర్మించాలని, 357 సర్వే నెంబర్ భూ సమస్యను పరిష్కరించాలని. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రికి తెలిపారు. ఇప్పటికీ కొంతమంది రైతులకు రుణమాఫీ ,రైతు భరోసా ఇవ్వలేదని వెంటనే అందరికీ వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, సిపిఎం గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్, రంగస్వామి గౌడ్, చంద్రయ్య, రాముడు, కురుమయ్య, అబ్దుల్లా, కృష్ణయ్య, వెంకటేష్ ,మౌలాలి, నారాయణ, వెంకట రాజయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామంలో రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లయన్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు

**కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన**

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**నర్సింగ్ స్కూల్ కోసం స్థల పరిశీలన**

బోధన్, మార్చి 8 (జనంసాక్షి) :



బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను శనివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. కొత్తగా నెలకొల్పిన వాటర్ ప్లాంట్ కు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నిర్మించదల్చిన లయన్స్ జనరల్ హాస్పిటల్ కోసం కంటి ఆసుపత్రి పక్కనే అందుబాటులో గల స్థలాన్ని పరిశీలన జరిపారు. అధునాతన సదుపాయాలతో కూడిన మొబైల్ ఐ స్క్రీనింగ్ వ్యాన్ ను సందర్శించి, ఈ సంచార వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గడిచిన పాతికేళ్ల నుండి ట్రస్టు ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా నామమాత్రపు రుసుముతో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు జరగాలనే ఉద్దేశంతో లయన్స్ ఆసుపత్రికి రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను వర్తింపజేయడం జరిగిందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి పైసా ఖర్చు లేకుండా శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు. నేత్ర చికిత్సలతో పాటు ఇతర వైద్య సేవలను కూడా విస్తరించేలా లయన్స్ జనరల్ ఆసుపత్రి ఏర్పాటుకు ట్రస్టు నిర్వాహకులు ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. లయన్స్ జనరల్ హాస్పిటల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చొరవ చూపుతామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులో తెచ్చేందుకు లయన్స్ ఆసుపత్రి ట్రస్టుకు తోడ్పాటు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కాగా, ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ నిర్మాణం కోసం బోధన్ పట్టణ శివారులోని అంబం గేట్ వద్ద గల ఎన్.ఎస్.ఎఫ్ స్థలాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు, రవాణా వసతి వంటి వాటికి అనువైన వాతావరణం ఉండడాన్ని గమనించిన కలెక్టర్, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని స్థానిక అధికారులకు సూచించారు. వీరి వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంధాలయ చైర్మన్ రాజిరెడ్డి, బిల్ల రామ్మోహన్, నాగేశ్వర్ రావ్, లయన్స్ కంటి ఆసుపత్రి ఫౌండర్ లయన్స్ బసవేశ్వర్ రావ్, లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ నరసింహ రెడ్డి, ఇందూరు కొడాలి కిషోర్, విధ్యావికాస్ శ్రీనివాస్ రావ్, విజయ్ కుమార్, ఉమేష్ షిండే, , ప్రదీప్ గుప్తా, కటకం రమేష్, డీఈఓ అశోక్, తహశీల్దార్ విఠల్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ఆర్థిక సంక్షోభానికి కారణం ప్రభుత్వం

గోదావరిఖని (జనంసాక్షి) :



**కార్మిక సమస్యలు ఫణంగా పెట్టాలా**

**సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో Gdk-2, 2ఏ, ఒసిపి-5, ఏరియా హాస్పిటల్ ఉద్యోగస్తులను కలిసిన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్రస్క్షరాల సమావేశంలో యజమాన్యం గుర్తింపు సంఘానికి జరిగిన చర్చలలో యజమాన్యం చెప్పిన వాదనలో ఏమాత్రం సమంజసంఘలేదని వాటిని అడ్డంగా పెట్టి కార్మికులసమస్యల పరిష్కారానికి కమిటీల పేరుతో కాలయాపన చేయటం సరైన పద్ధతి కాదని సింగరేణి కాలరేస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తున్నది పెప్స్ మీద ఇన్కమ్ టాక్స్ సాలీనా 91 కోట్లు సింగరేణి యాజమాన్యం పై భారం పడుతుందని చెప్పిన యజమాన్యం దాదాపు 35 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లు లో సంస్థ కేవలం వడ్డీ రూపంలో నష్టపోతున్న దానితో పోలిస్తే ఏమాత్రం సమంజసం గా లేదని స్పష్టం చేశారు. అలాగే ఒక్క పైసా ఆర్థిక భారం పడని మారుపేర్ల విషయం విజిలెన్స్ పేరుతో పెండింగ్ పడ్డ అంశాలు పరిష్కారానికి గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ గాని అలాగే ఐదు జాతీయ కార్మిక సంఘాలతో పాటు గత గుర్తింపు సంఘం చేసుకున్న ఒప్పందం గాని యజమాన్యం ఇప్పటివరకు అమలు చేయకుండా మరల అదే సమస్యపై గుర్తింపు సంఘంతో కమిటీ వేయడం ఆంతర్యం ఆలస్యం చేయటం కాదా అని పేర్కొన్నారు. సొంత ఇంటి పథకం పై సిఐటియు సుదీర్ఘకాలంగా పోరాటం చేయడం ఫలితంగా మరియు కోల్ ఇండియాలో కూడా సొంత ఇంటి పథకం పై ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత సింగరేణిలో ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని త్వరితగతిన పరిష్కారం చేయటానికి పూనుకోవాలని పేర్కొన్నారు. మిగతా అంశాలు కూడా స్పష్టంగా పేర్కొనక పోవటం పై సిఐటియు అసంతృప్తిని వ్యక్తం చేసింది. పై విషయాల పట్ల గెలిచిన సంఘం సరైన వైఖరితో స్పష్టత లేకపోవడం వల్ల కార్మికులకు అన్యాయం జరిగిందని కాబట్టి ఇకనైనా కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, పి శ్రీనివాసరావు, దాసరి సురేష్, ఏ శంకర్, పి సమ్మయ్య, వి రామన్న, టీ శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, బొంకూరి సురేష్, సంపత్, రాజు, బి చంద్రయ్య, పులి ఈశ్వర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఆదివారం ఆగమాగం..!

- చికెన్ వద్దు.. మటన్ కొయ్యవోయ్
- ముక్కలేకుండాగానే పప్పు పచ్చిపులుసే !
- చికెన్‌ను వదిలేసి మటన్ వైపు జనం మొగ్గు
- ఆదివారం కిటకిటలాడుతున్న మటన్, ఫిష్ మార్కెట్లు

**సండే వచ్చేసింది మరి. ప్రతివారం మాదిరిగానే చికెన్ తిందామా వద్దా..? ఏమో..కోళ్లకు బర్డ్‌ఫ్లూ అంటున్నారు చికెన్ తింటే ఏమవుతుందో ఏమో ! ముక్కలేనిదే ముద్ద దిగదు కదా..ఏం చేయాలి ? తప్పదు..పిరం అయినా సరే, మటనో, చేపలో కొనుక్కొని రావాలి. ఇప్పుడు మాంసాహార ప్రియుల నాడి ఇదే!**



**రాజోలి, మార్చి 8 (జనంసాక్షి)**
గత కొన్ని రోజులుగా చికెన్ సెంటర్లు వెలవెలబోయాడంతో మటన్ షాపులు, చేపల మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. కిలో చికెన్ తెచ్చి వండుకొని రెండు పుటలా ఇష్టంగా తినే సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు కోళ్ల పేరెత్తితేనే వామ్మో అంటున్నారు! లైవ్, స్కిన్‌లెస, బోన్‌లెస్.. ఇలా చికెన్ అమ్మకాల జాబితాలో రేట్లు బాగా తగ్గించినా కూడా ఆ షాపుల వైపే జనం వెళ్లడం లేదు. ఫలితంగా చికెన్ అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. కోళ్లకు సోకిన బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రభావంతో మాంసం ప్రియులు చికెన్ అంటేనే ఉలిక్కి పడుతున్నారు. దీంతో బర్డ్ ఫ్లూ ముందు కిలో చికెన్ రూ.250 ఉండగా ప్రస్తుతం రూ.160కి పడిపోయింది. ఆదివారం కిలో చికెన్ రూ.160 నుంచి రూ.100కి అమ్మినా కొనేవారు కరువయ్యారు. దీంతో చేపలు, మటన్ ధరలు అమాంతం ఎగబడ్డాయి. సాధారణంగా కిలో మటన్ రూ.750 వరకు ఉండగా డిమాండ్ కారణంగా రూ.850 వరకు పెరిగింది. కిలో రక రకాల చేపలు రూ.160 నుంచి 500 వరకు పలుకుతున్నాయి.

**మధ్యతరగతి కుటుంబాలకు..**
రెక్కల కష్టం చేసి.. వచ్చే పైసలతో ఆ పూట పొట్టపోసుకునే కూలీలకు ఆదివారం వచ్చిందంటే అగ్గువకు దొరికే చికెనే విందు ! అయితే బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో చికెన్ కొనేందుకు భయపడుతున్నారు. అటు మటన్, ఫిష్ కొనే స్థోమత లేక ఇబ్బందులుపడ్డారు. కొందరు తక్కువ ధరకు దొరికే తలకాయ కూర, బోటిని ఏదో కొన్నాం అంటే కొన్నాం అన్నట్లుగా ఓ పావుకిలో తెచ్చుకొని సరిపెట్టుకున్నారు.

**కూరగాయల రేట్లు సైతం..**
హోటల్‌కి వెళ్తే చికెన్ బిర్యానీ, చికెన్ స్టార్టర్స్‌ను ఇష్టపడే వారంతా ఇప్పుడు మటన్తో పాటు చేపలు, రొయ్యల వంటకాలను అడుగుతున్నారు. వీధుల్లో బండ్ల మీద చికెన్ వంటకాల వ్యాపారాలన్నీ పడిపోయాయి. ప్రభుత్వ సంక్షేమ, ప్రైవేటు విద్యాసంస్థల హాస్టళ్లల్లో మెనూలో మార్పులు చేశారు. మాంసం పెట్టాల్సిన రోజు కూడా కాయగూరలతో వండినవే పెడుతున్నారు. దీంతో కూరగాయల ధరలు సైతం పెరుగుతున్నాయి. గత కొన్నరోజులుగా బర్డ్ ఫ్లూ భయాలు వెంటాడుతుండటంతో చికెన్ కు దూరమైన వినియోగదారులు మటన్, చేపల వైపు మొగ్గుచూపుతున్నారు.

**ఆదివారం వస్తే 80 కోళ్లు అమ్మేవాళ్లం**
ఆదివారం వస్తే కనీసం 60 నుంచి 80 కోళ్ల విక్రయాలు జరిగేవి. ఇప్పుడు 5 కోళ్లు కూడా అమ్మలేకపోతున్నాం. దీంతో ఈ వారం అసలు కోళ్లు తేవడమే మానేశాం. అయితే మటన్ బాగా కొంటున్నారు. సాధారణంగా ప్రతి ఆదివారం 2,3 పొట్టేళ్ల మాంసాన్ని అమ్మేవాళ్లం. ఇప్పుడు 10 పొట్టేళ్ల మాంసాన్ని అమ్ముతున్నాం. రాత్రి అయినా ఇంకా అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి.

**వలి, మాంసం వ్యాపారి, శాంతినగర్**

## రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**చేవెళ్ల, మార్చి 8 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ కార్మికులకు రావాల్సిన మూడు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు నాగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహ గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి 1 నుండి ప్రతినెల జీతాలు చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వ మాట ప్రకారం వెంటనే వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పని విధానం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే మూడు నెలల బకాయి వేతనాలను చెల్లించని పక్షంలో 15 నుంచి విధులు బహిష్కరించి ఆందోళన పోరాటాల సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ డివిజన్ మహిళా కన్వీనర్ సుజాత, ఉపాధ్యక్షులు నాగేష్, భూపాల్, స్వామి,రామ్, చందర్, మనీల, సుజాత, గట్టయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చి 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం భారతీయ జనతా పార్టీతోనే సాకారమవుతుందని కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ జిల్లా పట్టబద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఈమధ్య జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీగా అంజిరెడ్డి ఘన విజయం సాధించిన దరిమిలా శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయనను తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకేలు అందజేసి శాలువాను కప్పి ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో దేశ సార్వభౌమత్వాన్ని, దేశ అభివృద్ధిని కోరుకునే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, సెక్యులరిజం పేరుతో కొన్ని దేశంలోని అంతర్గత శక్తులు భారతదేశ ఐక్యతను, అభివృద్ధిని అడ్డుకోవడానికి అనేక కుట్రలను పన్నుతున్నాయన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టి, దేశ నిర్మాణం కోసం చేపడుతున్న ప్రణాళికలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గమనిస్తున్న తెలంగాణ యువత, విద్యావంతులు, మేధావులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిజెపికి సంఘీభావం ప్రకటిస్తున్నారని, ఇది పరోక్షంగా భాజపా అఖండ విజయం అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అభివర్ణించారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఇప్పటికే అధోగతి పాలు కావడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం నిర్మాణాత్మక అభివృద్ధిని సాధించాలంటే తప్పకుండా భారతీయ జనతా పార్టీ పరిపాలన అవసరమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, వెంకటరమణయ్య, పవన్, రామచందర్, అమరేందర్, ప్రతాప్ సింగ్, రాజేష్ శెట్టి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగ హక్కుల కోసం పోరాడుదాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 8 (జనం సాక్షి) :** మహిళలపై అణచివేత, ఆదిపత్యం, లింగ వివక్షకు, వ్యతిరేకంగా రాజ్యాంగా హక్కులకై పోరాడుదామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని అందుకు ప్రతీ ఒక్కరూ మహిళా హక్కులు, అభివృద్ధి కై కృషి చేయాలని, మహిళలనుగౌరవించడం వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నామన్నారు. 1908 లోనే అమెరికాలో మహిళలు తమ శ్రామిక హక్కుల కోసం పోరాడినప్పుడు 1910లో క్లారా జట్కిన్ అనే జర్మన్ మహిళా నాయకురాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభించాలనే ప్రతిపాదన ముందుకు తెచ్చారని 1911లో తొలిసారిగా ఆస్ట్రియా డెన్మార్క్ స్విట్జర్లాండ్, జర్మనీ లాంటి దేశాల్లో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేస్తున్నాం.భారత రాజ్యాంగం కూడా మహిళలకు సమాన హక్కులు ఇచ్చిందని దాన్ని అమలు చేయించుకోవాల్సిన భాద్యత నేడు అన్ని వర్గాల మహిళలదని, వారికి అండగా ఉండాల్సిన బాధ్యత పురుషులకి అనికూడా గుర్తు చేశారు. అంతరం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కొత్తల్ల యాదగిరి కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మనం సాధించిన విజయం రేపటి జీవితానికి నాంది

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్, మార్చి 8 (జనం సాక్షి) :** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని మనం సాధించిన విజయం రేపటి మన జీవితానికి నాంది కావాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు,శనివారం నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకే ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు టెక్నాలజీ ద్వారా తెలియని విషయాలను తెలుసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు టెక్నాలజీ ద్వారా నాలెడ్జి పెంచుకోవడానికి అతిగా టెక్నాలజీని వాడకూడదని సెల్ ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని విద్యార్థులకు గుర్తు చేశారు ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విషయంలో పాఠశాల ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సంప్రదించి విద్యార్థుల బిహేవియర్ ను పరిశీలించాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నర్సిరెడ్డి చైర్మన్ యశ్వంత్ రెడ్డి ప్రిన్సిపాల్ మేఘన,మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్,నాయకులు పంబల బిక్షపతి,రామ్ చందర్, రింగుల ప్రసాద్,హరికృష్ణ, జ్ఞానేశ్వర్ గుప్తా, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి



**నాగిరెడ్డిపేట్, మార్చి 8 (జనం సాక్షి) :** చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి చెందిన ఘటన చినూరు గ్రామంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చినూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఉస్మాన్ వయస్సు (28) సంవత్సరాలు శుక్రవారం ఉదయం 11 గంటలకు గ్రామ శివారులో గల మంజీరా నదిలోకి చేపల వేటకు వెళ్లి తిరిగి రాలేకపోయేసరికి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడని దర్యాప్తులో కుటుంబ సభ్యులు తెలుపగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ మల్లారెడ్డి తెలిపారు.

## 14న హెూలీ జరుపుకోవాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 8 (జనం సాక్షి) :** హిందువుల ముఖ్యమైన పండగలలోని హెూలీ పండుగను ఈనెల 13 తేదీన గురువారం రాత్రి 10 గంటల 30 నిమిషాల తర్వాత కామ దహనాన్ని పూర్తిచేసుకుని మరుసటి 14న హెూలీ పండుగను జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కదుదాస్ తెలిపారు. హెూలీ పండుగ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు, జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ 57 కులాలకు ప్రత్యేక ఎంబీఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ఓయూ, మార్చి 8 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశంలో 57 ఎంబీఎస్సీ కులాలకు ప్రత్యేక ఎంబీఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

## అంబీర్ చెరువు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, మార్చి 8 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అంబీర్ చెరువులో మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపి వివేకానంద అధికారులను ఆదేశించారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబీర్ చెరువు పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. మురుగునీరును చెరువులలో చేరకుండా చర్యలను తీసుకోవాలని సూచించారు. సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బి ఆర్ ఎస్ నిజాంపేట్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఇరిగేషన్ అధికారులు నరేంద్ర, మునిసిపల్ డి ఈ దాసయ్య, ఏయ్ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు శ్రీకర్ గుప్తా, జస్వంత్, సాంబశివారెడ్డి, శిల్పా, సాయి, ప్రదీప్, గురుమూర్తి, సాయిరాజ్, సుబ్బరాజు, శివ, తేజ, త్రినేత్రరావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- పిఎసి చైర్మన్ అరికెపూడి




**శేరిలింగంపల్లి, మార్చి 8 (జనం సాక్షి) :** ఆకాశంలో సగం, ప్రతి పురుషుడిలో సగముగా భావించే మహిళల సంక్షేమంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి మహిళా సాధికారతను సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికపూడి గాంధీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో స్థానిక కార్పొరేటర్ మంజులా రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆమె నివాసంవద్ద నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలకు అరికపూడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్పొరేటర్ దంపతులతో కలిసి మహిళా దినోత్సవ కేకును కట్ చేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మహిళా సోదరీమణులకు అరికపూడి శాలువలు కప్పి సత్కరించారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, మహిళా దినోత్సవంరోజున మహిళా సోదరీమణులకు చీరలను అందచేసి తన గొప్ప మనసును చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ఆర్థిక స్వాలంబన పొందాలని, పురుషులతో సమానంగా సమాజంలో రాణించాల్సిన ఆవశ్యకతను ఆయన ఎత్తి చూపారు. 'స్త్రీ' లేకపోతే జననం లేదు! 'స్త్రీ' లేకపోతే గమనం లేదు! 'స్త్రీ' లేకపోతే సృష్టిలో జీవం లేదు! 'స్త్రీ 'లేకపోతే అసలు సృష్టియే లేదు! సమాజాన్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేస్తున్నానని, ఆడపిల్ల పుట్టినప్పటినుంచి పెరిగి పెళ్లి చేసుకొని మళ్ళీ శిశువుకు జన్మనిచ్చే వరకు ప్రతి దశలో అమ్మ వలె, అన్న వలె, మేనమామ వలె అండగా ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళలు ఆర్థిక సాధికారికతను సాదించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళ సంక్షేమంకోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాన్ని తాకేలా ఘనంగా నిర్వహించుకోవాలని అరికపూడి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నాగరాజు, ఒ. వెంకటేష్, ఎల్లమయ్య, భవాని, నరేందర్ బల్లా, యశ్వంత్ మరియు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.




*బ్యాంకులు రుణాలు మంజూరుచేయాలన్నా.. తక్కువ వడ్డీకే లోన్ దొరకాలన్నా మెరుగైన క్రెడిట్ స్కోరు నిర్వహించడం చాలా ముఖ్యం, క్రెడిట్ స్కోరును పెంచుకోవడంతో పాటు తగ్గకుండా చూసుకోవడమూ కీలకమే. ఈ విషయంలో మనకు రెండు పదాలు తరచూ వినిపిస్తుంటాయి. అవే సాఫ్ట్ ఎంక్వైరీ, హార్డ్ ఎంక్వైరీ, ఇంతకీ ఏమిటివి? వీటివల్ల క్రెడిట్ స్కోరుపై పడే ప్రభావం ఎంత?*



# క్రెడిట్ స్కోరుపై దేని ప్రభావమెంత?

ఒక వ్యక్తి ఆర్థిక ఆరోగ్యం ఎలా ఉందో క్రెడిట్ నివేదిక స్కోరును చూసి తెలుసుకోవచ్చు. క్రెడిట్ స్కోరు 750కి మించి ఉంటే మంచి స్కోరున్నట్లు లెక్క ఇలా క్రెడిట్ స్కోరు చూసుకోవడాన్ని సాఫ్ట్ ఎంక్వైరీ అంటారు. ప్రీ అప్రూవ్డ్ లేదా ప్రీ క్వాలిఫైడ్ లోన్/ క్రెడిట్ కార్డు, ఎంప్లాయిమెంట్ బ్యాక్ గ్రౌండ్ టెక్ వంటివీ సాఫ్ట్ ఎంక్వైరీ కిందకే వస్తాయి. దీనివల్ల క్రెడిట్ స్కోరుకు ఎలాంటి నష్టమూ ఉండదు.

రుణం లేదా క్రెడిట్ కార్డు కావాలంటూ బ్యాంకులను సంప్రదించినప్పుడు రుణ దరఖాస్తును ఆమోదించే క్రమంలో క్రెడిట్ స్కోరును చూస్తాయి. దీన్నే హార్డ్ ఎంక్వైరీ. వాహన రుణం తీసుకోవడం, తనఖా రుణాలు, వ్యక్తిగత రుణాలూ హార్డ్ ఎంక్వైరీ కిందకే వస్తాయి. అంటే మీరు రుణం కోసం ఎదురుచూస్తున్నారని అర్థం. మీరు బ్యాంకును సంప్రదించిన ప్రతిసారీ.. ఆ వివరాలు నివేదికలో నమోదవుతాయి. ఫలితంగా క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

**క్రెడిట్ స్కోరుపై ప్రభావం ఎంత?**


హార్డ్ ఎంక్వైరీ వల్ల క్రెడిట్ స్కోరు తగ్గుతుంది. అయితే, అది తాత్కాలికమే. క్రెడిట్ రిపోర్టులో మాత్రం ఆ వివరాలు దీర్ఘకాలం పాటు కొనసాగుతాయి. కాబట్టి రుణం కోసం పదే పదే బ్యాంకులను సంప్రదించకూడదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. సాధారణంగా హార్డ్ ఎంక్వైరీ వల్ల 5-10 పాయింట్ల మేర క్రెడిట్ స్కోరు తగ్గొచ్చు. తక్కువ సమయంలో పదే పదే రుణం కోసం ప్రయత్నిస్తే మీ క్రెడిట్ స్కోరు వేగంగా తగ్గే అవకాశం ఉంది.

**ప్రభావం తగ్గించుకోవాలంటే?**

మీకు అవసరమైనప్పుడు మాత్రమే రుణం లేదా క్రెడిట్ కార్డు కోసం సంప్రదించడం మంచిది.

- ఒక్కో దరఖాస్తు మధ్య కనీసం మూడు నుంచి 6 నెలల వ్యవధి ఉండేలా చూసుకోవాలి.
- ఏదైనా రుణం కోసం ప్రయత్నించే ముందు సాఫ్ట్ ఎంక్వైరీ కిందకు వచ్చే ప్రీ అప్రూవ్డ్ రుణాలు ఏమైనా ఉన్నాయోమో తనిఖీ చేయడం ఉత్తమం. తద్వారా హార్డ్ ఎంక్వైరీ నుంచి తప్పించుకోవచ్చు.
- బోనస్లు, రివార్డుల కోసం క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడమూ మంచిది కాదు. క్రెడిట్ కార్డు దరఖాస్తు కూడా హార్డ్ ఎంక్వైరీ కిందకే వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

చివరిగా ఎప్పటికప్పుడు క్రెడిట్ స్కోరును తనిఖీ చేసుకోవడం మంచిది. ఏడాదికోసారి ఒక్కో సంస్థ నుంచి ఉచితంగా క్రెడిట్ స్కోరును తీసుకునే వీలుంది. ఒకవేళ మనకు తెలియకుండానే మన పేరుతో రుణాలు తీసుకుని ఉంటే క్రెడిట్ స్కోరులో వాటిని గుర్తించొచ్చు. వెంటనే సంబంధిత బ్యాంకులకు ఫిర్యాదు చేయడం వల్ల నష్టం వాటిల్లకుండా చూసుకోవచ్చు.




# రిటర్న్‌ల దాఖలుకు డెడ్‌లైన్

పన్ను చెల్లింపు దారులకు ఐటీఆర్ (ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్) దాఖలుకు సంబంధించి గడువు సమీపిస్తోంది. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను మార్చి 31, 2025 లోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను ఎప్పుడైనా దాఖలు చేయవచ్చు. కానీ సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన రెండు సంవత్సరాలలోపు మాత్రమే ఇది చేయాల్సి ఉంటుంది. ఇదివరకు 2022లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అప్ డేట్ చేసిన రిటర్నుల దాఖలుకు అవకాశం కల్పించారు. ఈ నిబంధన ఆర్థిక చట్టం 2022లో ప్రవేశపెట్టబడింది. దీంతో పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేసేందుకు అవకాశం లభించింది.

**రిటర్న్‌ల ప్రాధాన్యం**

అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేయడానికి ప్రధాన కారణాలు వ్యాజ్యాలను నివారించడం. దీంతో పాటు స్వచ్ఛంద పన్నులను ప్రోత్సహించడం. పన్ను అధికారులు పన్ను ఎగవేతను గుర్తించినప్పుడు, ఆ విషయం సుదీర్ఘమైన వ్యాజ్య ప్రక్రియ ద్వారా వెలుగులోకి వస్తుంది. ఈ సమస్యను నివారించడానికి, ఆర్థిక మంత్రిత్వ శాఖ పన్ను చెల్లింపుదారులు చెల్లించాల్సిన అదనపు పన్నును చెల్లించడం ద్వారా అప్‌డేట్ చేసిన రిటర్న్ దాఖలు చేయడానికి అనుమతించింది. ఈ అదనపు పన్నును గడువు ముగిసే సమయానికి చెల్లించాలని సూచించింది.




**గడువు తేదీలు**

2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, అప్‌డేట్ చేసిన రిటర్న్‌ను దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 31, 2025గా ఉంది. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారులు 2022-23 ఆర్థిక సంవత్సరానికి కూడా అప్ డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేయవచ్చు. కొన్ని అసాధారణ పరిస్థితులలో తప్ప, ఏ పన్ను చెల్లింపుదారుడైనా ఈ రిటర్న్‌ను దాఖలు చేయవచ్చు. ఒక వ్యక్తి సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి సెక్షన్ 139(3) కింద నష్ట రిటర్న్ దాఖలు చేసినప్పటికీ, అప్ డేట్ చేసిన రిటర్న్‌ను దాఖలు చేయవచ్చు, కానీ అది నష్టానికి పన్ను రిటర్న్ కాకూడదు. అయితే ఈసారి మాత్రం గడువు పెంచే అవకాశం లేదని తెలుస్తోంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 410 | ₹ 49.2 |
| వరంగల్ | ₹ 412 | ₹49.4 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 86,100 (24 క్యారెట్లు) | ₹ 78,925 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹79,035 (22 క్యారెట్లు) | ₹86,220 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,360

## బీమా బ్రాండ్లలో ఎల్‌ఐసీకి మూడో స్థానం

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)కు మరో ఘనత దక్కింది. ప్రపంచంలోని అత్యంత బలమైన బీమా బ్రాండ్లలో ఎల్ఐసీకి మూడో స్థానం దక్కింది. ఈ ఏడాదికి గాను విడుదలైన 'బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 100' నివేదిక ప్రకారం.. ఎల్ఐసీ 100లో 88 బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ (బీఎస్ఐ) స్కోర్ సాధించింది. 94.4 బీఎస్ఐ స్కోర్‌తో పోలాండ్‌కు చెందిన పీజెడ్‌యూ ప్రపంచంలోనే అత్యంత బలమైన బీమా బ్రాండ్‌గా నిలిచింది. 93.5 స్కోర్‌తో చైనా లైఫ్ ఇన్సూరెన్స్ రెండో స్థానంలో ఉంది.

బ్రాండ్ విలువలో 12వ స్థానం: ప్రపంచంలోని అత్యంత విలువైన 100 బీమా బ్రాండ్లలో ఎల్ఐసీకి 12వ స్థానం లభించింది. ఎస్‌బీఐ లైఫ్ 76వ స్థానంలో ఉంది. భారత్ నుంచి ఈ రెండింటికే చోటు జాబితాలో దక్కింది. ఎల్ఐసీ ఆర్థిక పనితీరు విషయానికొస్తే, 2024 డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 17 శాతం వృద్ధితో రూ.11,056.47 కోట్లకు పెరిగింది.

# రోష్ని నాడార్ మల్హోత్రాకు 47% వాటా?

### హెచ్‌సీఎల్ ఫౌండర్ కీలక ప్రకటన.. కుమార్తెకు భారీ గిఫ్ట్

ప్రముఖ టెక్ సంస్థ హెచసిఎలం హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు, బిలియనీర్ శివ్ నాడా ర్, తన వ్యూహాత్మక వారసత్వ ప్రణాళికలో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, హెచ్‌సీఎల్ కార్ప్, వామా ఢిల్లీ సంస్థల్లో 47% వాటాను తన కుమార్తె రోష్ని నాడార్ మల్హోత్రాకు బహుమతిగా ఇచ్చారు. దీంతో ఈ నిర్ణయం నాడార్ కుటుంబానికి, హెచ్‌సీఎల్ గ్రూప్‌కి ఒక కొత్త దశను సూచిస్తుంది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థ ప్రస్తుతం భారతదేశంలో మూడో అతిపెద్ద ఐటీ కంపెనీగా కొనసాగుతోంది.



**వ్యూహాత్మక వారసత్వ ప్లాన్**

శివ్ నాడార్, 1976లో హెచ్‌సీఎల్‌ని స్థాపించారు. ఆ తర్వాత ఈ సంస్థను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దారు. ఇప్పుడు ఆయన కుమార్తె రోష్ని నాడార్ మల్హోత్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రస్తుత ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఈ 47% వాటా బహుమతితో, ఆమెకు సంస్థలో మరిన్ని అధికారాలు, నియంత్రణ అవకాశాలు లభిస్తాయి. ఈ నిర్ణయం శివ్ నాడార్ వ్యూహాత్మక వారసత్వ ప్రణాళికలో భాగంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. నాడార్ కుటుంబం, హెచ్‌సీఎల్ గ్రూప్‌ను భవిష్యత్తులో కూడా విజయవంతంగా కొనసాగించడానికి ఈ నిర్ణయాన్ని తీసుకుంది. రోష్ని నాడార్ మల్హోత్రా, ఇప్పటికే హెచ్‌సీఎల్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో ఈ కొత్త బాధ్యతలు ఆమెకు మరిన్ని అవకాశాలను అందిస్తాయి.




**మహిళా దినోత్సవం సందర్భంగా..**

ఈ నిర్ణయాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తీసుకోవడం విశేషం. ఇది మహిళల శక్తిని, నాయకత్వాన్ని ప్రోత్సహించడానికి తీసుకున్న కీలక నిర్ణయమని చెప్పవచ్చు. శివ్ నాడార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో వారి శక్తిని గుర్తించి, ప్రోత్సహించడం చాలా అవసరమని వెల్లడించారు.

**మల్హోత్రా సిద్ధం..**

ఈ క్రమంలో రోష్ని నాడార్ మల్హోత్రా, హెచ్‌సీఎల్‌లో తన బాధ్యతలను మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆమెకు ఉన్న అనుభవం, నైపుణ్యాలు, హెచ్‌సీఎల్ గ్రూప్‌ను మరింత అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. ఆమెకు ఉన్న వ్యాపార దృష్టి, హెచ్‌సీఎల్‌ను కొత్త దిశలో నడిపించనుంది. ఈ నిర్ణయం హెచ్‌సీఎల్ గ్రూప్ మార్కెట్ స్థితిని కూడా ప్రభావితం చేయనుంది. రోష్ని నాడార్ మల్హోత్రా, హెచ్‌సీఎల్‌లో కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా, సంస్థ వ్యూహాలను అభివృద్ధి దిశలను మార్చనున్నారు. ఇది హెచ్‌సీఎల్‌కు కొత్త అవకాశాలను తీసుకొచ్చి, మార్కెట్‌లో మరింత పోటీని పెంచనుంది. ఈ నిర్ణయం హెచ్‌సీఎల్‌ను మరింత బలంగా, సమర్థవంతంగా మార్చడానికి దోహదం చేస్తుంది.

## హెచ్‌పీసీఎల్ సీఎండీగా వికాస్ కౌశల్



ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్) కొత్త ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా వికాస్ కౌశల్ నియమితులయ్యారు. ఆయన అయిదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. 53 ఏళ్ల కౌశల్, ఇంతకు ముందు మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ కీర్నేలో గ్లోబల్ లీడర్ (ఇంధన, ప్రాసెస్ ఇండస్ట్రీస్)గా పనిచేశారు. కీర్నే ఇండియా కంట్రీ హెడ్, ఎండీగా కూడా వ్యవహరించారు. ఒక ప్రభుత్వ రంగ కంపెనీ అధిపతిగా ప్రైవేట్ రంగ కన్సల్టెంట్‌ను నియమించడం ఇదే తొలిసారి. ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులుగా సరైన వ్యక్తులను నియమించడానికి ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఆయన వేతన స్కేలు రూ.2,00,000- 3,70,000గా ఉంది.

## మారుతి సుజుకీ.. హీరో ఫిన్కార్ప్‌తో ఒప్పందం

కొత్త, పాత కార్ల కొనుగోలుదారులకు రుణ సౌకర్యాన్ని అందించడానికి మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్..హీరో ఫిన్కార్ప్ లిమిటెడ్తో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు శనివారం ప్రకటించింది. ఈ ఒప్పందం.. రెండు కంపెనీల సీనియర్ అధికారుల సమక్షంలో అధికారికంగా జరిగింది. వీరిలో మారుతి సుజుకీ మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ, మారుతి సుజుకీ ఫైనాన్స్, డ్రైవింగ్ స్కూల్ జనరల్ మేనేజర్ విశాల్ శర్మ ఉన్నారు. హీరో ఫిన్కార్ప్ తరపున ఎండీ , సీఈఓ అభిమన్యు ముంజాల్, ఇతర సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు హాజరయ్యారు. ఈ ఒప్పందంతో మారుతి సుజుకీ ఇండియా (ఎంఎస్ఐఎల్) 40 కంటే ఎక్కువ రిటైల్ ఫైనాన్స్ భాగస్వాములను కలిగి ఉంది. దీంతో వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా వారికి విస్తృత శ్రేణి ఫైనాన్స్ ఎంపికలు లభిస్తాయని మారుతీ పేర్కొంది. మారుతి సుజుకీతో ఈ భాగస్వామ్యం ప్రతి భారతీయుడికి కారు యాజమాన్యాన్ని సులభతరం చేసి, మరింత అందుబాటులోకి తీసుకువస్తుందని హీరో ఫిన్కార్ప్ ఎండి, సీఈఓ అభిమన్యు ముంజాల్ అన్నారు.

### కామాపేక్ష లేని పెదాల స్పర్శ...
# పోక్సో నేరమనలేం




ఢిల్లీ : లైంగిక వేధింపుల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే పోక్సో చట్ట నిబంధనల ప్రకారం... కామాపేక్ష లేని పెదాల స్పర్శను నేరంగా పరిగణించలేమని దిల్లీ హైకోర్టు తెలిపింది. శరీరం తాకడాన్ని, బాలిక సమీపంలో నిద్రించడాన్ని లైంగిక దాడిగా పేర్కొంటూ ఈ చట్టం కింద విచారణ జరపలేమని జస్టిస్ స్వరణ కాంత శర్మ తెలిపారు. అయితే, మహిళల పాతివ్రత్యానికి భంగం కలిగించే బలవంతపు చర్య, లేదా దాడిని నేరంగా భావించే ఐపీసీ సెక్షన్ 354 కింద ఈ కేసును కొనసాగించవచ్చని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే తల్లి వదిలిపెట్టడంతో ఓ బాలిక శిశు సంరక్షణ కేంద్రంలో పెరిగింది. పన్నెండేళ్ల వయసులో ఆ బాలిక తన కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వచ్చినప్పుడు ఆమె సమీప బంధువైన వ్యక్తి ఇబ్బందికరంగా ప్రవర్తించాడంటూ పోక్సో కేసు నమోదైంది. దీనిని సవాల్ చేస్తూ ఆ వ్యక్తి దిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. బాలిక గౌరవానికి భంగకరంగా వ్యవహరించకపోవడం, నిందితుడికి దురుద్దేశాలు ఉన్నట్లుగా మేజిస్ట్రేట్, పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో బాధితురాలు వెల్లడించకపోవడం వంటి కారణాలను పరిగణనలోకి తీసుకుంటూ పోక్సో సెక్షన్ 10 ప్రకారం నమోదైన కేసును కొట్టివేస్తున్నట్లు జస్టిస్ స్వరణ కాంత శర్మ తెలిపారు. మహిళలకు వారి దేహంపై సర్వాధికారాలు ఉంటాయని, వారికి ఇష్టంలేకపోతే చిన్నగా తాకినా నేరమేనని ఐపీసీ సెక్షన్ 354 చెబుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీని ప్రకారం నిందితుడిపై కేసును కొనసాగించవచ్చని పేర్కొన్నారు. పోక్సో కేసుల నమోదులో ట్రయల్ కోర్టులు సహేతుకంగా వ్యవహరించాలని, లాంఛనప్రాయమైన, అస్పష్ట ఆదేశాలివ్వరాదని అభిప్రాయపడ్డారు.

## ఢిల్లీలో.. మహిళా సమృద్ధి యోజన పథకం ప్రారంభం

**ఢిల్లీ, మార్చి 8 (జనంసాక్షి) :** దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. 'మహిళా సమృద్ధి యోజన' పథకాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి నేడు మంత్రివర్గ సమావేశం లో ఆమోదం తెలిపినట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. ఈ పథకం కింద ఢిల్లీలోని అర్హత కలిగిన మహిళల కు నెలకు రూ.2,500 అందించనున్నారు. ఢిల్లీలో అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తామని బీజేపీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ ప్రభుత్వం శనివారం మంత్రివర్గ సమావేశంలో మహిళా సమృద్ధి యోజన పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద మహిళలకు ఆర్థిక సాయం అందించేందుకు రూ.5,100 కోట్లు కేటాయించినట్లు జేపీ నడ్డా ప్రకటించారు.



# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

- అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి
- మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**ఒంగోలు, మార్చి 8 (జనంసాక్షి) :** మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.



## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అప్పటి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి.

ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్ వ్యవహరిస్తున్నారు. ఇక. ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు.


అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

# రష్యాతో డీల్ చేయడం చాలా ఈజీ: ట్రంప్

రష్యా- ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఆయన మాస్కోను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ తో పోలిస్తే రష్యాతో డీల్ చేయడం చాలా సులభమని పేర్కొన్నారు. శుక్రవారం వైట్హౌస్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈమేరకు మాట్లాడారు.

'ఉక్రెయిన్ వద్ద అంత బలం లేదు.. అయినా వారితో వ్యవహరించడం చాలా కష్టంగా ఉంది. రష్యాతో డీల్ చేయడం చాలా ఈజీ. ఆ దేశాధ్యక్షుడు పుతిన్‌పై నాకు విశ్వాసం ఉంది. నాకు అతనితో మంచి సంబంధాలు ఉన్నా యి. అతను ఈ యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నాడు' అని పేర్కొన్నారు. ఇక, మాస్కో దళాలు రాత్రివేళ కీవ్పై భీకర దాడులు చేయడానికి గల కారణం తనకు అర్థమైందన్నారు. వాస్తవానికి ఆ స్థానంలో ఎవరున్నా ఏం చేస్తారో పుతిన్ సైతం అదే చేస్తున్నారని తాను భావిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు శాంతి ఒప్పందానికి అంగీకరించే ముందు ఉక్రెయిన్ భద్రతా హామీకి ఒత్తిడి చేస్తుందన్నారు. ఇది కాల్పుల విరమణ, శాంతి ఒప్పందాల్లో అమెరికా ప్రమేయాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు కొన్ని షరతుల మేరకు తాత్కాలిక ఒప్పందానికి సిద్ధమేనని రష్యా పేర్కొంది. ఇటీవల అమెరికా ప్రతినిధులతో శాంతి ఒప్పందంపై జరిగిన చర్చల్లో తుది పరిష్కారానికి తమ అభ్యర్థనలను తెలిపినట్లు అక్కడి అధికార వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై క్రెమ్లిన్ ఎలాంటి ప్రకటన చేయలేదు.



రష్యా- ఉక్రెయిన్ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలను ఆపేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. దీనిపై చర్చించేందుకు ఇటీవల వైట్ హౌస్ వేదికగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, ట్రంప్ల భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీలో ఇరువురి నేతల మధ్య జరిగిన వాగ్వాదం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అనంతరం శాంతి సాధనకు అవసరమైన చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని, బలమైన తుదిఒప్పందం కోసం అమెరికాతో కలిసి పనిచేస్తామని జెలెన్స్కీ చెప్పారు. ఇదిలాఉండగా.. ఉక్రెయిన్పై రష్యా భీకర దాడులు చేస్తున్న నేపథ్యంలో మాస్కోపై బ్యాంకింగ్ ఆంక్షలు, సుంకాలు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు..

## రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబు కలకలం



పారిస్: రెండో ప్రపంచ యుద్ధం నాటి పేలని ఓ బాంబును పారిస్‌కు సమీపంలోని రైలు పట్టాలపై గుర్తించడంతో కలకలం రేగింది. దీంతో లండన్, బ్రస్సెల్స్ మీదుగా వెళ్లే హైస్పీడ్ రైళ్ల సేవలు శుక్రవారం ఉదయం నుంచి నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యంత రద్దీగా ఉండే గారే డూ నార్త్ మార్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో స్టేషన్‌ను కొద్దిసేపు మూసివేశారు. ఫ్రాన్స్కు ఉత్తరాన ఉన్న అంతర్జాతీయ గమ్యస్థానాలకు గారే డూ నార్త్ ప్రధాన రవాణా కేంద్రం. ఇక్కడి నుంచి లండన్, బ్రస్సెల్స్ తదితర నగరాలకు రోజుకు 7 లక్షల మందికి పైగా రాకపోకలు సాగిస్తారు. "సైన్-సేయింట్- డెనిస్ వద్ద కార్మికులు మట్టి పని చేస్తుండగా తెల్లవారుజామున 4 గంటలకు పేలని రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబును గుర్తించారు. బాంబు స్క్వాడ్.. దాన్ని నిర్వీర్యం చేసిందని.. సాయంత్రానికి రైల్వే సేవల్ని పునరుద్ధరించారు" అని ఫ్రెంచ్ జాతీయ రైళ్ల సంస్థ ఎస్ఎన్సీఎఫ్ తెలిపింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09 మార్చి 2025

# అతివల్లో చైతన్యం..
# ఆకాశమంతే



### మహిళల ప్రాతినిధ్యం పెరగాలి : విజయలక్ష్మి, మునిపల్లి మాజీ జెడ్పీటిసి



చట్ట సభలతోపాటు వివిధ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగాలి. వారికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇంకా వివక్ష కొనసాగుతోంది. ఉన్నత విద్యా ప్రమాణాలు ఉన్నా సమాజంలో తగిన స్థాయిలో గుర్తింపు లభించడం లేదు. ప్రాథమిక విద్యలో బాలికల ప్రవేశాలు అధికంగా ఉన్నప్పటికీ ఉన్నత విద్యలో వారి సంఖ్య తగ్గిపోతోంది. చట్టాలు, హక్కులపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. మహిళలకు స్వప్రయోజాలు కుటుంబ వ్యవస్థపై ఉన్న అవగాహన తమ హక్కులు, చట్టాలపై ఉండడం లేదు. స్వయం ప్రతిపత్తిలో స్వతహాగా రాణించే స్థాయికి ఎదగాలి. బాలికల డ్రాపౌట్స్ శాతాన్ని తగ్గించి వారికి ఉన్నత విద్యను అందించాలి.

### చాలెంజ్‌గా తీసుకోవాలి : సరస్వతి,సదాశివపేట తహసిల్దార్



మహిళలు ప్రతి విషయాన్ని చాలెంజ్ గా తీసుకున్నప్పుడే ఉన్నతి సాధ్యమవుతుంది. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి విజయం సాధించాలి. తోటి మహిళలకు సహకారం అందించాలి. మహిళలు సాధించిన విజయాలను గుర్తించి ఉత్సాహం తెచ్చుకోవాలి. ప్రభుత్వం కూడా మహిళలను అన్ని విధాల ప్రోత్సహిస్తుంది.

### అక్షరంతోనే మహిళల అభివృద్ధి : కవిత, కేజీబీవీ ప్రత్యేక అధికారిని



మహిళలు కచ్చితంగా చదువుకోవాలి. మనకెందుకు చదువు అన్న భావన ఉండకూడదు. అరకొర చదు వుల వల్ల ఏ రంగంలోనూ నిలబడలేరు. ఉన్నత చదువులే లక్ష్యంగా సాధన చేయాలి. దీనివల్ల కుటుం బాన్ని, తరువాత సమాజాన్ని తీర్చిదిద్దే అవకాశం లభిస్తుంది.

### మార్పు ఇంటి నుంచే రావాలి : పిల్లోడి జయమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్



మహిళా సాధికారత అనేది ఇం టి నుంచే ప్రారంభం కావాలి. కుటుంబ వ్యవస్థలో వివక్ష ఉండకూడదు. మగ, ఆడ అనే భేదాలు లేకుండా సమానంగా చూడాలి. అంతేకాదు సమాజం లోనూ మార్పు రావాలి. ప్రతి మహిళా పురుషుడితో సమానంగా అన్ని రంగాల్లో మేటి అనిపించుకునేం దుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. మహిళలు తల్లిగా, ఆలిగా, అత్తగా కుటుంబ వ్యవస్థను గాడిలో పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా అన్ని శాఖలను సమన్వయం చేస్తున్నారు. ప్రస్తుత సమాజంలో అతివలు కూడా పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

### పురుషులకు దీటుగా ఆయా రంగాల్లో రాణిస్తున్న మగువలు
### ప్రభుత్వ ఉద్యోగులుగా సమర్థంగా విధుల నిర్వహణ
### ప్రజాప్రతినిధులుగా నిస్వార్థంగా ప్రజా సేవ
### జిల్లాలో ఘనంగా మహిళ దినోత్సవం

సంగారెడ్డి ప్రతినిధి, మర్చి 08 (జనంసాక్షి)

అతివలు ఆకాశంలో సగం.. ప్రకృతికి ప్రతిరూపం.. మానసిక పరిపక్వతకు దర్పణం.. ఓర్పు నకు నిర్వచనం.. అయినా గతంలో అవకాశాలు శూన్యం.. వంటింటికే పరిమితం. నేటి ప్రజా ప్రభుత్వంలో మహిళలకే తొలి ప్రాధాన్యం.. రాజకీయాల్లో ప్రథమ తాంబూలం.. పదవుల్లో అగ్రభాగం... పరిపాలనలో కీలకస్థానం.. సమాజంపై తిరుగులేని ఆధిపత్యం.. సాధికారతకు నిలువెత్తు నిదర్శనం. ఉద్యోగం పురుష లక్షణం అనే నానుడికి ఎప్పుడో కాలం చెల్లింది. కళాశాల మెట్లెక్కడానికి భయపడే రోజుల నుంచి కళాశాలలను నడిపే రోజులకు కాలం గిర్రున తిరిగింది. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో మహిళలు అన్నింటా ముందున్నారు. ఆకాశమే హద్దు గా అవకాశాలు సృష్టించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇటు విద్యా, ఉద్యో గాల్లో.. అటు కుటుంబ బాధ్యతల్లో తమదైన పాత్ర పోషిస్తున్నారు. ఉన్నతస్థాయికి చేర డమే లక్ష్యంగా పెద్ద పెద్ద చదువులూ చదువుతున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళల మనోగతం.

**ప్రభుత్వ ఉద్యోగులుగా మహిళలు**

ప్రభుత్వ ఉద్యోగులుగా, ప్రజా ప్రతినిధులుగా విధులు నిర్వహిస్తున్న పలువురు మహిళలు... ఆయా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, ఆస్పత్రుల్లో మహిళలే అధికారులుగా పనిచేస్తున్నారు. ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు సేవ చేస్తూ, వారి మన్ననలు పొందుతున్నారు. పురుషులకు దీటుగా ఆయా రంగాల్లో రాణిస్తున్నరు మహిళలు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆయా మహిళలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు.

## నిధులు మంజూరు చేయాలని ఎంపీకి వినతి

ఎడపల్లి, మార్చి 8 (జనంసాక్షి) :



మండల కేంద్రంలోని బ్రాహ్మణ వైకుంఠ ధామంకి ప్రహరీగోడ, రజక సంఘం కమ్యూని టీహాల్ కోసం ఎంపీ నిధులు కేటాయించాలని కోరుతూ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యంలో శనివారం ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, నాయకులు ప్యాట గంగాధర్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శ్రీపాద శర్మ, బంటు వైద్య, చిట్టెపు రాంగోపాల్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాలు అందుకున్న మహిళా ఉద్యోగులు

బెల్లంపల్లి, మార్చి 8, (జనంసాక్షి)



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మంచి ర్యాల కలెక్టరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలానికి చెందిన ఇద్దరు మహిళా ఉద్యోగులు కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా సన్మానం, ప్రశంస పత్రాలను అందుకు న్నారు. నెన్నెల తహసీల్దార్ కార్యాలయంలో గిర్థవర్ గా విధులు నిర్వహిస్తున్న సులోచన రాథోడ్, ఐకేపీలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న గజెల్లి విజయలక్ష్మి విధుల్లో అంకితభావం, ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ప్రశంస పత్రాలు అందుకున్నారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న గిర్థవర్ సులోచన రాథోడ్, ఏపీఎం విజయలక్ష్మిని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి నిరసనగా మత్స్యకారుల ఆందోళన

గణపురం ,మార్చి 08 (జనం సాక్షి)



గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మి కులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరస న వ్యక్తం చేశారు. శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణం లో సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసన్నల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకు పోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదం గా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్ కు ధారా దత్తం చేయా లని చూస్తున్నారని. దీంతో వందలాది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7 నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## పన్ను సమస్యలపై మున్సిపాలిటీల్లో ప్రత్యేక రెవెన్యూ మేళాలు

### అదనపు కలెక్టర్ గాంగ్వార్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో ప్రత్యేక రెవెన్యూ మేళా నిర్వహిం చనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు.ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు.
సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయా ల్లో ఈ సేవలు అందుబాటు లో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమి షనర్లు సిబ్బంది అందుబాటు లో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలే ఈ సృష్టికి మూలం

### ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, ఆర్సీ, మార్చి 8(జనంసాక్షి)





నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కూచుకుళ్ళ సరిత రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా.

## పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

**మేను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి**

**రాయికోడ్ లో పలు విద్యాలయాల తనిఖీ చేసిన చైర్మన్, స్పెషల్ ఆఫీసర్**

రాయికోడు, మార్చి 8, (జనం సాక్షి)




రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థిని విద్యార్తులందరు మంచిగా చదువుకొని నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ లు సూచించారు. మండల కేంద్రమైన రాయికోడ్ లోని బిసి హాస్టల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు పెన్సిళ్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ హాస్టల్లోని విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని హాస్టల్ వార్డెన్ శారదకు సూచించారు. రాయికోడు లోని బాలికల గురుకుల పాఠశాల, మోడల్ పాఠశాల, కేజీబీవీ విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయాల్లో నీ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు పలు రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా అల్లాపూర్ చౌరస్తాలోని బాలికల విద్యాలయం లో విద్యార్థులకు వండిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. తదనంతరం కేజీబీవీ, మోడల్ స్కూల్లోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తప్పకుండా అందించాలని సూచించారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో విద్యాలయాలలో కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. తమ పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని పలువురు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విన్నవించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కు నివేదించి సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఏ షరీఫ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దత్తురాని, హాస్టల్ వార్డెన్ శారద, మోడల్ స్కూల్ సిబ్బంది రవీందర్, పవిత్రన్ ,విజయ్, మంజుల రాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



కరీంనగర్ బ్యూరో, మార్చి 06 (జనంసాక్షి) :

మహిళలు అభివృద్ధికి పునాది అని కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ... మహిళలు కుటుంబ పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమాజంలో ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారని తెలుపుతూ కుటుంబ వ్యవహారాలకు ఎటువంటి విఘాతం కల్గించకుండా సుఖవంతమైన జీవితాన్ని కల్పించేటువంటి శక్తి మహిళలు కలిగి ఉంటారని కొనియాడుతూ ప్రతి మగవారి విజయంలో స్త్రీ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. మహిళలు వారు కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజంలో ఇతరులకు నైతిక విలువల పట్ల అవగాహన కల్పించి వాటిని పాటించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని చెప్పారు. వేడుకలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మగువే జగమంతా....!

ఖమ్మం, (జనంసాక్షి)




మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు
కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు
వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం

మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని, ఇంటా బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి, బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్ దే విజయం

**ఓటర్లకు అవగాహన కల్పించి ఉంటే కాంగ్రెస్ 5 వేల మెజారిటీతో గెలిచేదిసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి)**

: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి, బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాడని ఓటర్లకు అవగాహన కల్పించి ఉంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5 వేల పైన మెజారిటీ తో గెలిచే వాడని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాధాన్యత ఓట్ల గురించి చిన్న చిన్న తప్పుల వల్ల ఓటు చెల్లకుండా పోతుందని తెలియక పోవడం వల్ల 28 వేల ఓట్లు వృధా అయ్యాయని అందులో సగానికి పైగా కాంగ్రెస్ అభ్యర్థి కి చెందినవే ఉన్నాయని నరేందర్ రెడ్డి అన్నారు. మెజారిటీ ఓటర్ల తీర్పు కాంగ్రెస్ అభ్యర్థి వైపు ఉన్నా సాంకేతికంగా ఓటమి పాలు కావడం జరిగిందని దీనికి బిజేపి నాయకులు విర్ర వీగడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఓటర్లు ఈవీఎం లకు అలవాటు పడ్డారని ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరుకు ఎదురుగా కొంతమంది 01 అని ఓటర్ లిస్టులో 2 వ స్థానంలో ఉండడం వల్ల 02 అని రైట్ గుర్తు పెట్టి ఇలా దాదాపు 15 వేలకు పైచిలుకు ఓట్లు చెల్లని ఓట్లు వేశారని వీరందరూ కూడా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు గానే వేశారని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలో సమన్వయం గురించి సునీల్ రావు మాట్లాడడమేంటని కొత్తగా బిజెపిలో చేరిన సునీల్ రావు మొదలు బిజేపీ లో ఉన్న అసమ్మతి వాదుల గురించి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. సిఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి సునీల్ రావుది కాదని రొటీన్ పర్యటనలో భాగంగా ప్రజలకు కులగణన గురించి, ఎస్సి వర్గీకరణ గురించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజలకు వివరించడానికి ముఖ్యమంత్రి పర్యటన చేశారని అదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున వాటి గురించి మాట్లాడారు. అంతేగాని ప్రత్యేకించి ఎమ్మెల్సీ ఎన్నిక గురించి ముఖ్యమంత్రి పర్యటన చేయలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ సింగ్ బిఆర్ఎస్ కండువా కప్పుకొని నామినేషన్ దాఖలు చేశాడని ఆయనకు

బిఆర్ఎస్ మద్దతు ఇవ్వకుండా చీకటి ఒప్పందం ప్రకారం బిజేపీ కి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అర్ష మల్లేశం, నగేష్ ముదిరాజ్ జీడి రమేష్, దండి రవీందర్, దన్న సింగ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కుర్ర పోచయ్య, చాంద్ పాషా, మహమ్మద్ భారీ, బషీర్, వాడి వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం



**జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనంసాక్షి)**

మెగాలోక్ అదాలత్ ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్అదాలత్ జరిగిందని, అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమన్నారు.

కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవంమహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మహిళా న్యాయవాదులను కోర్టు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, ఏపీపి విక్రాంత్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులతో పాటు మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ,సుజాత ,పద్మ, సరితా, పావని, నయమా నాసారి, మమత పాల్గొన్నారు.

# గరిమిళ్లపల్లి - ఓడేడు మధ్య తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి



**చిట్యాల/టేకుమట్ల మార్చి 9 (జనంసాక్షి)**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ**
**పోలీస్, పీఆర్ అధికారుల సహకారంతో రోడ్డు పునరుద్ధరణ పనులు**
**కొనసాగుతున్న రాకపోకలు**
**ఎమ్మెల్యే జీఎస్సార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న రెండు జిల్లాల ప్రజలు**

: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. కాగా, అటు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. ఇట్టి విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతు న్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు సీఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మహిళా డెయిరీలో మహిళలకు ఉత్తమ పురస్కారాలు

**మహిళా పురస్కారం అందుకున్న కాశిరెడ్డి నీరజ...**

**భీమదేవరపల్లి, మార్చి 8(జనం సాక్షి)**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం – 2025 సందర్భంగా ముల్కనూర్ మహిళా డెయిరీలో అధ్యక్షులు బుర్ర ధనశ్రీ అధ్యక్షతన మహిళా పురస్కారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సమితి స్థాయిలో అత్యధికంగా గేదే పాల సరఫరాలో గుజ్జేటి సరిత, రజిత, ఆవు పాల సరఫరాలో గుజ్జేటి సరిత, పోతరాజు రాజమణిలకు (2023–24) బహుమతులు అందజేశారు. ములుకనూరు డెయిరీ చరిత్ర, పనిచేసే విధానం, అందిస్తున్న సేవలు తెలిపే కొత్తగా తయారు చేయించిన డెయిరీ బ్రోచర్ ను అధ్యక్షులు బుర్ర ధనశ్రీ, పాలకవర్గం, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. అదేవిధంగా డెయిరీ మహిళా సిబ్బందికి 4 గురికి కాశిరెడ్డి నీరజ, మిరియాల శారద, బరిగే యాదలక్ష్మి, కొట్టే వసంత లకు ఉత్తమ పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, మహిళా సిబ్బంది, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనంసాక్షి)**





వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ సతీమణి మరియా, కుమార్తె సంగీత, కాబోయే అల్లుడు మాక్స్ శనివారము శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రధాన ద్వారం వద్ద వారికి స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచం నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం నిజంగా తల్లి, చెల్లి, అక్క, అమ్మ ఎవరిని జ్ఞాపకం చేసుకున్నా మహిళ ఉన్నది కాబట్టే మనుగడ సాగుతున్నదన్నారు. వేములవాడ మాకు కన్నతల్లి లాంటిదని మేమంతా వేములవాడ మట్టి మనుషులమని ఇక్కడున్న ప్రజలంతా సుభిక్షంగా వుండడమే మా ఏకైక కోరిక అన్నారు. మా తండ్రి రాజేశ్వర్ రావు ఈ ప్రాంత అభివృద్ధికి పని చేశారని వారి అడుగుజాడల్లో మేము కూడా ఈ ప్రాంత అభివృద్ధి చేశామన్నారు. కొత్తగా యువతరం కూడా వస్తోందిని సామాజిక మార్పు కొరకు జరుగుతున్న ప్రక్రియ దేశం మొత్తం జరుగుతున్నదన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా వేములవాడ నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అభివృద్ధి మరింత గొప్పగా జరగాలని మీ ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.

కుటుంబ సమేతంగా దేవస్థానం పక్కనే ఉన్న ఉడిపి హొటల్లో పార్టీ ముఖ్య నాయకులతో,మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి అల్పాహారం చేశారు.

# కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు**

**భూపాలపల్లి, మార్చి 8 (జనం సాక్షి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిలాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు మాట్లాడుతూ. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు.

# కాంగ్రెస్‌లో విభేదాల్లేవ్

**మా లీడర్లు యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిలే**

**పాలకుర్తి, మార్చి08(జనంసాక్షి)**




నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేకుండా అందరు కలిసి పని చేస్తున్నారని, పాలకుర్తి. తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొంత మంది కాంగ్రెస్ నాయకులు కోవర్టులుగా పని చేస్తున్నారని, వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి నిత్యం ప్రజల మధ్య ప్రజలతో కలిసి అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపడు తున్నారని అన్నారు. మాజీ మంత్రి దయాకర్ రావు కుట్ర చేసి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలిపై కొంతమంది కోవర్ట్ కాంగ్రెస్ నాయకులతో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కు రాత పూర్వకంగా పిర్యాదు చేయించారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని అన్నారు. స్వంత ఖర్చులు వెచ్చించి. జేసీబీలు ఏర్పాటు చేసి కాల్వల్లో మట్టిని తీయించి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అమెరికా నుంచి అధికారులతో ఫోన్లో మాట్లాడి నీటిని రప్పించారని తెలిపారు. అయితే మాజీ మంత్రి దయాకర్ రావు అధికారులతో మాట్లాడి తన వల్లనే కాల్వల ద్వారా సాగునీరు విడుదల అయిందని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఓడిపోయినప్పటికి కూడా ప్రతిపక్ష నాయకుడు దయాకర్ రావు ఎందుకు ప్రజల మధ్య తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. సమావేశంలో పాలకుర్తి, కొడకండ్ల, పెద్దవంగర మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాటోతు నెహ్రు, ఎర్రబెల్లి రాఘవరావు, బిల్లా సుధీర్రెడ్డి, పింగిలి ఉష, రాజేష్ నాయక్, సురేష్, మార్కెట్ కమిటి చైర్పర్సన్ లావుడియా మంజుల, బండి పెల్లి మనమ్మ, మొలుగూరి యాకయ్య, ఎండి మదర్, నలమాస రమేష్, ఆదినారాయణ, సలేంద్ర శ్రీనివాస్, పులిగిల్ల వెంకన్న, ఉప్పల సురేష్ బాబు, తదితరులు ఉన్నారు,



# రైతుకు పట్టం కట్టాలంటే బహుజన రాజ్యం రావాలి

**ఎన్పిజెఎఫ్ చైర్మన్ విజిఆర్ నారగోని**

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 08 (జనం సాక్షి)**

రైతుకు పట్టం కట్టాలంటే, కూలీకి కిరీటం పెట్టాలంటే బహుజన రాజ్యం రావాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ (ఎన్పిజేఎఫ్) చైర్మన్ నారగోని వెంకట గీత రామచంద్రయ్య (వీజిఆర్) అన్నారు. డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ దగ్గరలో గల కన్వెన్షన్ హాల్లో బహుజన ఐక్య వేదిక స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుజన చైతన్య సదస్సు కు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షు డు, చాగల్ మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా నేషనల్ పొలిటి కల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నారగోని వెంకటగీత రామచం ద్రయ్య హాజరై మాట్లాడుతూ బహుజనులందరం ఏక మైనప్పుడే అనుకున్నది సాధించగలుగుతామన్నారు. గల్లి నుండి ఢిల్లీ వరకు, వార్డ్ మెంబర్ నుండి ప్రధాన మంత్రి వరకు బహుజనులకే రాజ్యాధికారం కావాలని అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థలలో బహుజను లకు అధిక స్థానాల కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీలు బహుజనుల జనాభా ప్రాతిపదికన రాజకీయ, ఆర్థిక,సామాజిక న్యాయం
చేయాలని అందుకు బహు జనులందరం ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పోగుల సారంగ పాణి, ముద్దపాటి సూర్యనారాయణ, రిటైర్డ్ హెచ్ఎం ఉబ్బని బిక్షపతి, సందుల రాజయ్య, సానాది రాజు, ఏదునూరి వెంకట్రాజం, పైసా రాములు, హనుమకొండ రాజన్న,ఊరడి శ్రీనివాస్, మారపాక కుమార్,ఏలియా, కీమా నాయక్, తాళ్ల పెల్లి యాదగిరి, గాదె అశోక్, అయిలపాక శ్రీనివాస్, తాటికొండ సన్నీ, దయాకర్, ఎడమ శంకర్,బొల్లు లక్ష్మి, పద్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**భూపాలపల్లి, మార్చి 8 (జనం సాక్షి):**



భూపాలపల్లి పట్టణం లోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు గౌరవ మాతృమూర్తులతో కలిసి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. వివిధ రంగాలలో కృషి చేసిన మహిళలందరినీ స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినిలు మహిళల గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా నృత్య ప్రదర్శన చేసి అలరించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ మాట్లాడుతూ మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలందరూ అన్ని రంగాల్లో ముందుండాలని వారందరికీ సమాన అవకాశాలు అందాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గౌరవ తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# నిమ్స్ ఆసుపత్రిలో గుండె మార్పిడి విజయవంతం

**ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప**

**ఖైరతాబాద్, మార్చి 08 (జనం సాక్షి)**



: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన గుండెను పం జాగుట్ట నిమ్స్ వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా విజ యవంతంగా అమర్చారు. రంగారెడ్డి జిల్లా కాటేద న్ కి చెందిన పూజారి అనిల్ కుమార్. 19 సం.గత కొన్నేళ్లుగా డైలేటెడ్ కార్డియో మయోపతి(డీసీఎం పీ) తో బాధ పడుతున్నారు. వైద్యుల సూచన మే రకు అవయవ దాత కోసం జీవన్ దాన్ లో గుండె దాత కోసం తన పేరును నమోదు చేసుకున్నారు. రెండు రోజుల క్రితం ఓ యువకుడు రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి పరిస్తితి విషమించడంతో బ్రెయిన్ డెడ్ అయియినట్లు వైద్యులు ప్రకటించారు .జీవన్ దాన్ లో పేర్లను నమోదు చేసుకున్న గ్రహీ తల పరిశీలించడంతో అనిల్ కుమార్ రక్త నమూ నాలు సరిపోయాయి. దీంతో బ్రెయిన్ డెడ్ వ్యక్తి గుండెను అమర్చేందుకు థొరాసిక్ హెచ్ వోడీ అమ రేశ్వర రావు, డాక్టర్లు గోపాల్, కళాధర్, అనస్థీషి యా డాక్టర్ నర్మద, వైద్య బృందంతో గుండె మార్పి డి చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తు తం రోగి అరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. వెంటిలే టర్ సహాయం లేకుండా ఐసీయూ సంరక్షణలో ఉన్నారు. నిమ్స్ ఇప్పటివరకు దాదాపు 15 గుండె మార్పిడి, 2 ఊపిరితిత్తుల మార్పిడి, ఒక కంబైన్డ్ హార్ట్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసింది. నిమ్స్ లో ఊపిరితిత్తుల మార్పిడి రోగులకు అధిక నాణ్యత గల శస్త్రచికిత్స మరియు శస్త్రచికిత్స అనంతర వై ద్య సంరక్షణను యూఎస్ లోని టెక్సాస్‌లోని యూ టీ నైరుతి వైద్య కేంద్రంతో అధికారిక ఎంఓయూ ద్వారా అందిస్తున్నారు. ఇదే తరహా గుండె మార్పి డి శస్త్ర చికిత్సను కార్పొరేట్ ఆసుపత్రిలో అయితే సుమారు రూ.40 లక్షల వరకు వెచ్చించాల్సి వచ్చే ది. కానీ ఇక్కడ రోగికి అరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించినట్లు ఆసుపత్రి డైరెక్టర్ నగరి బీరప్ప చెప్పారు.

# నేటి విద్యావిధానం ప్రశ్నించే తత్వాన్ని చంపేస్తోంది

- ప్రజాస్వామ్య రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు దేవకీదేవి
- ఆడపిల్లలు ధైర్యంగా బతికేలా పెంచాలి : వాయిస్ ఆఫ్ ఎర్త్ అరుణ్య జ్యోతి
- మనువాదం మహిళలను అణచివేసింది : జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రెహమాన్
- పురుషాధిక్య సమాజంలో సంఘటితంగా పోరాడాలి : చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి




**హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) :** నేటి విద్యావిధానం ప్రశ్నించే తత్వాన్ని చంపేస్తోందని ప్రజాస్వామ్య రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు దేవకీదేవి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా చైతన్య మహిళాసంఘం ఆధ్వర్యంలో వికారాబాద్‌లో ఎన్టీఆర్ చౌరస్తా నుండి వికారాబాద్ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లబ్‌లో సభ జరిగింది. జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ ఆహ్వానం పలికారు. వక్తలను ఆహ్వానించారు. జిల్లా సెక్రటరీ అలివేలు అధ్యక్షత వహించారు. మహిళా సమస్యలు చర్చించుకోడానికి శ్రామికుల త్యాగాల స్ఫూర్తిగా మార్చి8ని జరుపుకుందామని అన్నారు. అప్పుడు పని గంటలు వేతనాలు ఎంత దుర్భరంగా ఉండేవో.. వాటిని మార్చుకోడానికి వారు ఎన్ని త్యాగాలు చేసారో వివరించారు. ప్రజాస్వామ్య రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు దేవకీదేవి మాట్లాడుతూ అణగారిన ప్రజల మహిళల విద్యకోసం అభివృద్ధి కోసం అంబేడ్కర్ ఫూలే సావిత్రిబాయి ఫాతిమా కృషి చేసారని, నేటి విద్యావిధానం ప్రశ్నించే తత్వాన్ని చంపేస్తోందని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని అన్నారు. వాయిస్ అఫ్ ఎర్త్ నుండి ఆరుణ్య జ్యోతి మాట్లాడుతూ పురుషులు అన్ని రోజులు మావే అన్నట్లు ఉంటారని మహిళకువున్న ఈ ఒక్క రోజు కూడా స్వేచ్ఛగా మాట్లాడ లేరని అన్నారు. ఆడపిల్లని దేర్యంగా ఉండేలా పెంచాల న్నారు. రెండో సెషన్‌లో జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రెహమాన్ మాట్లాడుతూ మనువాదం మహిళల్ని అణచి వేసిందని, విద్యకు దూరం చేసి సతీసహగమనం లాంటి దురాచారాలని అమలు చేసిందని తెలిపారు. స్వాతంత్ర్య, తెలంగాణలాంటి పోరాటాల్లో పాల్గొన్న చరిత్ర మహిళలకు ఉందన్నారు. చదువులతల్లి సరస్వతి అంటూనే ఆడపిల్లల్ని విద్యకు దూరం చేసారని మన చదువుల తల్లులు సావిత్రి ఫాతిమాలే అన్నారు. మహిళా లాయర్ పూజ మహిళల చట్టపర హక్కుల్ని వివరించారు. ఉచితన్యాయ సలహా కేంద్రం ఉందని, ఉపయోగించుకోవాలని సూచించారు. చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి మాట్లాడుతూ పురుషాధిక్యం ఇంకా హింసాత్మకంగా మారిందని, సంఘటితంగా పోరాడాలని అన్నారు. దామగుండం ప్రాజెక్ట్ ఆపలేకపోయినా, అదొక అనుభవంగా తీసుకుని పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ధర్మసమాజ్ పార్టీ నుండి రవీందర్ మహిళల్లో మానసిక విప్లవం రావాలని మనువాదాన్ని వ్యతిరేకించాలన్నారు. భాగ్య వందన సమర్పణ చేశారు. ఈ సభ కొన్ని తీర్మానాలను ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి పిలుపైన మహిళల బాలికల హక్కులు సాధికారతకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, మహిళలపై అన్నిరకాల హింసను వ్యతిరేకించాలని, మైనింగ్ పేరుతో పర్యావరణ విధ్వంసం ఆదివాసీల హననం ఆపాలని కులహత్యలను అరికట్టాలి కులాంతర వివాహాల రక్షణ చట్టం రూపొందించాలని తీర్మానించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత, జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు పాల్గొన్నారు.







# మహిళలంటే సమాజంలో చిన్నచూపు

- సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్
- రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) :** పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్–2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.



# అదుపుతప్పి కాకతీక కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు

- ఇద్దరు గల్లంతు.. ఒకరి మృతి



**వరంగల్, మార్చి 8 (జనంసాక్షి) :** సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదవశాత్తూ కారు అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కాకతీయ కెనాల్‌లో గల్లంతు కాగా.. ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో మహిళను స్థానికులు అతికష్టం మీద రక్షించి ప్రాణాలు కాపాడారు. కుటుంబసభ్యులు ప్రమాదానికి గురికావడంతో బాధితురాలు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ ఎల్‌ఐసీలో డెవలప్మెంట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు. బంధువుల ఇంటికి వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఉదయం తన కారులో బయలుదేరాడు. అనితోపాటు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే అప్పటివరకూ సాఫీగా సాగిన వారి ప్రయాణం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురి చేసింది. వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. స్థానికులు చూస్తుండగానే ఎస్సారెస్పీ కెనాల్?లోకి కారు దూసుకెళ్లింది. దీంతో గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేశారు. ఈ మేరకు కాలువలోకి దిగిన స్థానికులు బాధిత కుటుంబాన్ని రక్షించే ప్రయత్నం చేశారు. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండడంతో వాహనం కొట్టుకుపోయింది. అతి కష్టం మీద ప్రవీణ్ భార్యను కాపాడగలిగారు. కాసేపటికే అక్కడికి చేరుకున్న గజఈతగాళ్లు ప్రవీణ్ కుమారుడి మృతదేహాన్ని వెలికి తీశారు. గల్లంతైన ప్రవీణ్, అతని కుమార్తె కోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. మరోవైపు ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు ప్రమాదానికి గురికావడంతో మేచరాజుపల్లిలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

- ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్, మార్చి8 (జనంసాక్షి) :** డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

# సమష్టిగా సింగరేణి ఉన్నతికి కృషి చేద్దాం

- క్రమశిక్షణ, సమయ పాలనతో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలి
- రెండు గనుల్లో ఒక షిఫ్ట్.. మొత్తం మహిళా ఉద్యోగులతో నిర్వహణ
- 37వ సంయుక్త సంప్రదింపుల కమిటీ భేటీలో సీఎండీ ఎన్.బలరామ్
- కంపెనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం : గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం నేతలు

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)



సింగరేణి సంస్థను మరింత అగ్రపథంలో నిలపడానికి యాజమాన్యంతోపాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం , అధికారుల సంఘం నాయకులంతా సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంచడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం సాయత్రం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలతో, అధికారుల సంఘం ప్రతినిధులతో నిర్వహించిన 37 వ జాయింట్ కన్సల్టేటివ్ మీటింగ్ కు అధ్యక్షత వహిస్తూ కంపెనీ భవిష్యత్తుపై పలు కీలక అంశాలను ప్రకటించారు. ఇప్పటివరకు తెలంగాణకే పరిమితమై ఉన్న సింగరేణి సంస్థ అనతి కాలంలో జాతీయ స్థాయి కంపెనీగా ఎదగనున్నదని, ముఖ్యంగా విదేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టనున్నదని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా పలు వ్యాపార విస్తరణ చర్యలను చేపడుతుందని, నేడు అధిక డిమాండ్ ఉన్న కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం ప్రముఖ దేశీయ కంపెనీల ఉమ్మడి భాగస్వామ్యంతో లాభదాయక ప్రాజెక్టులను చేపట్టే అవకాశం ఉందన్నారు. దేశీయ అవసరాల రీత్యా 5 వేల మెగావాట్ల సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందన్నారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ వారితో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, సుమారు 26 వేల కోట్ల రూపాయలను దీనికోసం కంపెనీ వెచ్చించనున్నదని తెలిపారు. ఇక్కడి నిర్మాణం పూర్తయినట్లైతే 5000 కోట్ల రూపాయల వరకూ ఆదాయం చేకూరనున్నదని, తద్వారా 800 కోట్ల రూపాయల లాభాన్ని సింగరేణి అర్జించే అవకాశం ఉందన్నారు. ఈ ప్లాంట్ల నుండి ఉత్పత్తి కానున్న విద్యుత్తు కొనుగోలుకు 25 ఏళ్ల వరకు రాజస్థాన్ సంసిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థ కొత్త గనులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి మరో నెల రోజుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాబోతుందన్నారు. 2025–26 లో మూడు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించుకో బోతున్నామని వివరించారు. అలాగే దేశంలో ఇతర చోట్ల లాభదాయకమైన ప్రాజెక్టులను చేపట్టే ఉద్దేశం ఉందని ఇవన్నీ కూడా కంపెనీకి బలమైన ఆర్థిక పునాదులు కల్పించడానికేనని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ విజయవంతంగా ముందుకు సాగాలంటే కార్మికులు తమ 8 గంటల షిఫ్ట్ సమయాన్ని పూర్తిగా ఉత్పత్తి కోసం వినియోగించాలని అప్పుడే ఉత్పత్తి వ్యయం తగ్గి, కంపెనీ లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గతంతో పోలిస్తే సింగరేణి బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందని, సింగరేణి బొగ్గు ధరలు ఇతర అమ్మకందారుల ధరల కన్నా కొంత అధికంగా ఉండటం వల్ల వినియోగదారులు సింగరేణి బొగ్గు కొనడానికి వెనకాడుతున్నారని, ఈ పరిస్థితిలో కంపెనీ ముందుకు సాగాలంటే ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్, నాయకులు నరసింహారెడ్డి, అధికారుల సంఘం సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి నరసింహులు వివిధ సమస్యల పైన తమ సూచనలు సలహాలు తెలియజేశారు. సంస్థ విస్తరణ, ఉత్పాదకత పెంపుదల వంటి విషయాల్లో తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ తరఫున డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పిఅండ్‌పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్‌డిఎం సుభానీ, జీఎం సీ.పి.పి. మనోహర్, జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, వివిధ కార్పొరేట్ శాఖల జీఎంలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మొదలైన విద్యుత్ కోతలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, మార్చి8 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక చోట కరెంట్ కోతలు ఉంటూనే ఉన్నాయి. అదేదో నిమిషాల పాటు కాదు.. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఈ కారణంగా అటు అన్నదాతలు, ఇటు పరిశ్రమల వారితో పాటు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తీవ్రంగా స్పందించారు. ఈ రోజు హైదరాబాద్‌లో నేనుండే బండ్లగూడ ఏరియాలో రెండు గంటల్లో ఆరు (6) సార్లు కరెంటు పోయింది!! రేవంత్ గారు.. మీరు కోతలు–ఎగవేతల సీఎం కాకపోతే మరేంది? అని ప్రశ్నించారు. మీ పాలనంతా అంధకారమే అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇక కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర కరెంటుతో పదేండ్ల పాటు గుండెలపై చెయ్యేసుకొని కంటి నిండా నిద్రపోయిన రైతన్నకు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం కావడంతో ఓవైపు భూగర్భ జలాలు అడుగంటి, మరోవైపు కరెంటు కోతలతో పంటలకు నీళ్లందక పచ్చని పొలాలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం ఉండిపోయింది. కడుపుమండి అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

# మహిళా సాధికారత మోదీతోనే సాధ్యం : బండిసంజయ్



**హైదరాబాద్, మార్చి8 (జనంసాక్షి) :** మహిళా సాధికారత ఒక్క ప్రధాన మంత్రి నరేంద్రమోదీతోనే సాధ్యమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళలు శక్తి స్వరూపాలని అభివర్ణించారు. స్త్రీలను అత్యంత గౌరవిస్తూ అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు బాధ్యతలు అప్పగించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. 'మహిళా శక్తి' అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా అని ప్రశ్నించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500లు హామీ ఏమైందని రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయని బండి సంజయ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైందన్నారు. తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులు అని బండి సంజయ్ కుమార్ కొనియాడారు. మహిళలను మభ్యపెట్టే పాలకులకు కర్రు కాల్చివాత పెట్టడం తథ్యమని హెచ్చరించారు. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును ఈ దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన పార్టీ బీజేపీ. ఏ మహిళల చేతిలో డబ్బు ఉందో ఆ కుటుంబం, ఆ దేశం సురక్షితంగా, ప్రగతి పథంలో నడుస్తుందని నమ్మి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆచరిస్తున్నారు. మహిళకు ఆర్థిక మంత్రి పగ్గాలు అప్పగించడంతో పాటు కేంద్ర కేబినెట్‌లో, ప్రభుత్వ పదవుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించారు. దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇళ్లను కట్టించి మహిళల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి ఇంటి తాళాలు అప్పగించడంతోపాటు మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించి మహిళలకు మోదీ అందజేయడానికి సిద్ధమయ్యారన్నారు. మహిళల పేరుతో ఎనిమిది కోట్ల కుటుంబాలకు నల్లా కనెక్షన్లు, ఇరవై ఐదు కోట్ల మంది స్త్రీలకు జన్ ధన్ బ్యాంక్ అకౌంట్లు, దాదాపు ఇరవై ఐదు కోట్ల మంది మహిళలకు 10 లక్షల కోట్ల రూపాయలను ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలిచ్చి నా అక్కా చెల్లెళ్లు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తూ మహిళా శక్తికి అసలైన నిర్వచనం చెబుతూ మహిళా సాధికారత అంటే ఏమిటో చేతల్లో చూపుతున్న మహనీయుడు మోదీ' అని బండి సంజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. దేశంలోని 11 కోట్ల మందికి ఉజ్వల కనెక్షన్లు అందించి కట్టెల పొయ్యి బాధ లేకుండా చేసి మోదీ మహిళల కంట కన్నీరు తుడిచారు. భేటీ బచావో.. భేటీ పడావో, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370